
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
బుధవారం 30, ఆగస్టు 2017, పేజీలు 20



ఒకే యంత్రంతో 32 రకాల పరీక్షలు

- జిల్లాలోనే మొదటిసారి మరికల్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు
- ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను వదిలి ప్రభుత్వ దవాఖానాలకు రావాలి
- హెల్త్ క్యూబ్ డివైజ్ పరీక్ష యంత్రం ఆవిష్కరణలో ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి



7

మరికల్ బాలుర పాఠశాల తనిఖీ

- పరిశుభ్రతపై కలెక్టర్ ఆరా..
- వంట గది పరిశీలన
- ప్రహరీని ఆనుకొని ఉన్న డబ్బాలను తొలగించాలని ఆదేశం

20





వార్త 10లో..

- పాలమూరు కేంద్రంగా నకిలీ సర్టిఫికెట్ల దందా
- టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, టీటీసీ, బీఈడీ ధ్రువపత్రాల విక్రయం
- రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు
- పరీక్షలు కూడా రాయనవసరం లేదు
- అర్హతల్లేకున్నా కన్సల్టెన్సీలు, అకాడమీల ఏర్పాటు
- భారీగా విస్తరించిన మాఫియా
- పత్రాలు చెల్లకపోవడంతో మోసపోతున్న అభ్యర్థులు

కాసులు కొట్టు పట్టా పట్టు

కష్టపడి చదవాల్సిన పనిలేదు. కాలేజీలకు వెళ్లాల్సిన అవసరం లేదు. చేతిలో కాసులుంటే కోరుకున్న డిగ్రీ చేతికొస్తుంది. ఇదేదో అభూత కల్పన కాదు. జిల్లా కేంద్రంలో సాగుతున్న నకిలీ సర్టిఫికెట్ల దందా భాగోతం ఇది. కేరళ, తమిళనాడు, బీహార్ రాష్ట్రాల్లోని పలురకాల యూనివర్సిటీల పేరుతో వన్‌ టైం సిట్టింగ్ కోర్సులు నిర్వహిస్తున్నామని నకిలీ సర్టిఫికెట్లు పుట్టిస్తున్నారు. వాటిని విక్రయించి పెద్ద మొత్తంలో డబ్బులు కొల్లగొడుతున్నారు. తక్కువ సమయంలో డిగ్రీ పూర్తి చేయాలనుకునే విద్యార్థులు, ఉద్యోగాల్లో ప్రమోషన్లకు ఉపయోగపడుతుందనే ఆకాంక్షతో ఉద్యోగులు, పోటీ పరీక్షల్లో పని కొస్తుందన్న ఆశతో నిరుద్యోగులు ఈ మాఫియా చేతిలో ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారు. కళ్లెదుటే, జిల్లా కేంద్రంలోనే అకాడమీల ముసుగులో ఈ దందా సాగుతున్నా నియంత్రించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం ఇటువైపు కన్నెత్తికూడా చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

– మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

రాజకీయ వేడి

ఉమ్మడి పాలమూరు జిల్లాలో రాజకీయ వేడి మొదలైంది. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం ప్రారంభమైన జల ఉద్యమం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఉద్యమం వేదికగా ప్రతిపక్ష పార్టీలు రాజకీయ వ్యూహాలకు పదునుపెట్టాయి. కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ, రాజకీయ జేఏసీ, తెలంగాణ ఇంటిపార్టీ, పాలమూరు అధ్యయన వేదిక, ఇతర ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమిస్తున్నాయి. ఇదే అంశంపై బీజేపీ సొంతంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని ప్రజాక్షేత్రంలోకి వెళ్తోంది. పాలమూరు ప్రాంతంలోని నాలుగు జిల్లాల్లో ముప్పేట దాడి మొదలవడంతో అధికార టీఆర్ఎస్ సైతం కృష్ణా జలాల వినియోగంపై తమదైన దీటు వాదనను ముందుకు తెస్తోంది. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగుతున్నారు. మొత్తంగా జిల్లాలో రాజకీయ వేడి నెలకొనడంపై ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.

– మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

- జల ఉద్యమంతో జనంలోకి నేతలు
- ఢీ అంటే ఢీ అంటున్న పార్టీలు
- ధర్నాల విజయవంతంతో జోష్‌లో ఉద్యమ శ్రేణులు
- నాగం నేతృత్వంలో బీజేపీ ప్రత్యేక పోరు
- దీటైన వాదనతో జనంలోకి టీఆర్ఎస్

మధ్య పేజీలో



జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ధర్నాలో మాట్లాడుతున్న ప్రొ.హరగోపాల్



ధన్వాడ శివారులో నేలకొరిగిన వరి పంటను చూపుతున్న రైతు కుర్మయ్య

జోరు వాన

- జిల్లా అంతటా భారీ వర్షం
- మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లోకి నీరు.. పంటలకు మేలు
- ఆనందంలో అన్నదాత

3

కూలిన మూడు ఇండ్లు

- నేలకొరిగిన వరి పంట
- రోడ్డుపై విరిగి పడ్డ మర్రి చెట్టు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కృష్ణా నీరు పాలమూరు ప్రజల హక్కు

● రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్



పాలమూరు: ఉమ్మడి జిల్లాలో పారుతున్న క్రిష్ణానది నీళ్ల పాలమూరు ప్రజలహక్కు. వాటిని సాగు, తాగునీటిగా ఇక్కడి ప్రజలు వాడుకున్న తరువాతే ఇతర ప్రాంతాలకు తరలించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ అన్నారు.

ప్రభుత్వం రైతులకు మేలు చేస్తున్నట్లు అందరు చెబుతుంటే మీరు కాదంటున్నారేమిటి?

కేవలం అధికారపార్టీకి చెందినవారు మాత్రమే అలా చెబుతున్నారు. వాస్తవానికి ఎన్నికల సమయంలో రైతులకోసం అమలు చేస్తామని చెప్పినదాంట్లో ఒక్కటికూడా అమలుకు కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం స్వామినాథX కమిషX ను చట్టంగా చేసి అమలు చేయాలి. రైతు పంటకు పెట్టిన ఖర్చుకు అదనంగా 50శాతం కలిపి రైతుకు ఇవ్వాలని "స్వామినాథX కమిషX " చెప్పింది. దానిని చట్టంగా చేసి తక్షణమే అమలు చేయాలి. రాష్ట్రం, దేశంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటనంతా మార్కెట్‌కు తెచ్చి తక్కువ ధరకు అమ్ముకుని నిలువునా మోసపోతున్నాడు. కర్నాటక ప్రభుత్వం క్రిష్ణానదిపై అనేక ఆనకట్టలు కడుతూనే ఉండటంతో తెలుగురాష్ట్రాలకు సాగునీరు అందటం లేదు.

పభుత్వం రైతు కమిటీలు వేసి పెట్టుబడిని ఇస్తానం టోంది కదా?

నీటితీరువా, విద్యాకమిటీలను ఎన్నుకున్న పద్ధతుల మాదిరిగానే రైతు కమిటీలను ఎన్నుకోవాలి. అలా కాదని నామినేటెడ్ పోస్టులను ఎన్నుకునే పద్దతిలో ఎన్నిక చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం నోటిఫికేషX విడుదల చేసింది. రైతులు, ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తున్న తీరును ఎండగట్టేందుకు ఆగస్టు 31, సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల స్థాయిలో రౌండ్‌టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం అవలంభిస్తున్న మోసాలను ప్రజలు, రైతులకు వివారిస్తాం

రాష్ట్రంలో భూ సర్వేచేసి రైతులకు మేలు చేస్తానని ప్రభుత్వం చెబుతోంది కదా?

భూసర్వే పేరుతో ప్రజలను మోసం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. ఖరీప్ అయిపోతున్నప్పటికీ రుణాలు, రుణమాపి, వాటి అమలు పనితీరుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తలేదు. రైతు ఎకరానికి రూ.20వేల ఖర్చు పెడుతుంటే ప్రభుత్వం కేవలం రూ.4వేలు ఇస్తానని చెప్పటం హాస్యాస్పదం. తెలుగు రాష్ట్రాల్లో రైతు క్వింటాల్ పంటకు పండిచేందుకు రూ.1476లు ఖర్చు పెడుతున్నారు. ప్రభుత్వం మాటల్లో కాకుండా చేతలో పనివిధానం చూపించాలి. ఎX డీఏ పాలనులో ఆత్మహత్యలు 40శాతం పెరిగాయి. కేరళ రాష్ట్రం తరహాలో రుణ విముక్తి చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయాలి. పంటల పరిహారం నేటికి ఇవ్వటంలేదు పీఆర్ఎల్ఐ పథకం పేరుతో హైదరాబాద్‌కు నీళ్ల తరలించుకు కుట్రసాగుతోంది.

ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు 27నుంచి 30వ తేదీ వరకు హైదరాబాద్‌లో ఉద్యానమహోత్సవం నిర్వహిస్తోంది కదా?

ప్రభుత్వం ఉద్యాన పంటలను వేసుకోవాలి చెప్పటంతో అనేకమంది రైతులు పండ్లు, కూరగాయలను సాగుచేసుకున్నారు. రైతులు టమాటలు అమ్మేటప్పుడు రూపాయికి కేజీ కొనటం.... వినియోగదారులు కొనేటప్పుడు రూ.60లకు కిలో అమ్మటమేనా ఉద్యాన పంటలను ప్రోత్సహించటమంటే. పండించినపంటలకు గిట్టుబాటు ధరతోపాటు రైతుకు పనిచేసినందుకు వేతనం లభించాలి. ప్రతి వస్తువును ఉత్పత్తిచేసినవారికి దర నిర్ణయించే శక్తి ఉంది. కేవలం రైతులకు మాత్రమే తాను పండిరిన పంటలకు ధర నిర్ణయించే హక్కులేకపోవటం దారుణం.

రైతులందరికి ప్రభుత్వం రుణమాపీ చేసిందా?

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీని దఫాలుగా చేయటంతో చేసిన అప్పులు పూర్తిగా తీరలేదు. వేలకోట్ల రూపాయలను బ్యాంకులకు ఎగవేతదారులు ఎగవేసినా పట్టించుకోకుండా దేశానికి ఆహార ఉత్పత్తులను అందించిన రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయలేదు. కొత్తగా పెట్టుబడికి అవసరమైన అప్పులు ఇవ్వలేదు. ప్రభుత్వం చేసే మంచిని ఆహ్వానించి చెడును కచ్చితంగా వ్యతిరేకిస్తాం. సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ముఖ్యమంత్రి కాదు రాష్ట్ర ప్రజలందరికి ముఖ్యమంత్రి. మంత్రులు పోచారం శ్రీనివాసరెడ్డి, ఈటెల రాజేందర్‌లు రైతులకు అన్ని విధాలుగా ఆదుకుని అండగా ఉంటామని చెప్పిన ప్రకటనలు నీటిమూటలుగా మిగిలాయి.

పదోన్నతి పొందినప్పుడు వేతన స్థిరీకరణ ఇలా



నారాయణపేట: ఉద్యోగులకు పదోన్నతి లభించినప్పుడు వేతన స్థిరీకరణను రెండు పద్ధతుల్లో ఏదైనా ఒక పద్ధతి ప్రకారం చేస్తారు.

● ఎఫ్ఆర్ 22 (ఏ)1 ప్రకారం అటోమెటిక్ అడ్వాX్స మెంట్ స్కీంలో 6, 12, 18, 24 సంవత్సరాల పదోన్నతి స్కూల్‌లు లభించినప్పుడు ఎఫ్ ఆర్ 22 ప్రకారం ఎఫ్ఆర్ 31(2) అనుసరించి వేతన నిర్ణయం జరుగును. ఐతే పదోన్నతి స్కేల్‌లో ఒక ఇంక్రిమెంట్ ఇచ్చి వేతన నిర్ణయం చేస్తారు. వార్షిక హెచ్చింపు తేది మాత్రం మారదు. జీఓ ఎంఎస్ నంబర్ 96 ప్రకారం మే 20, 2011న 24 ఏళ్ల ఎస్‌పీపీ 11 స్కూల్ తీసుకున్న తర్వాత పె కేటగిరి పదోన్నతి లభించినప్పుడు కూడా ఎఫ్ఆర్ 22(ఏ) రిడ్ విథX ఎఫ్ఆర్31 ప్రకారం వేతనాన్ని నిర్ణయిస్తారు.

●ఎఫ్ఆర్ 22(బీ) ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 239 ఆగస్టు 23, 1983 ద్వారా ఎఫ్ఆర్ 22(బీ)ని ప్రవేశపెట్టింది. ఈ జీఓ ప్రకారం ప్రస్తుతమున్న పోస్టు కన్న అదనపు బాధ్యతలు పెరిగి ప్రమోషX పొందితే ఈ రూల్ ప్రకారం వేతనాన్ని నిర్ణయం జరుగుతుంది. ఈ ఉత్తర్వులు డిసెంబర్ 25, 1982 నుంచి ఒక దానికి ఐచ్ఛికం తెలుపాలి.

● ప్రమోషX పోస్టులో చేరినప్పటి నుంచి నేరుగా ఎఫ్ఆర్ 22(బీ) ప్రకారం వేతన నిర్ణయం జరుపుట లేదా ప్రమోషX పోస్టులో చేరిన రోజు ఎఫ్ఆర్ 22 (ఏ1) ప్రకారం వేతన నిర్ణయం మొదటగా చేసి తదుపరి పాత పోస్టులోవచ్చు వార్షిక హెచ్చింపు తేది నాడు ఎఫ్ఆర్ 22 (బీ) ప్రకారం తిరిగి వేతన నిర్ణయం చేయుటకు అంగీకారం తెలపాలి. ఈ రెండు పద్దతుల్లో ఏ పద్ధతి ప్రకారం లాభం చేకూరుతుందో నిర్ణయించుకొని పదోన్నతి పొందిన ఒకనెలలోపు తెలుపాలి. సంబంధిత ఉద్యోగి నిర్ణయం ప్రకారం వేతనాన్ని పై అధికారి వేతన నిర్ణయిస్తారు.

● ఐచ్ఛిక ప్రకారం ప్రస్తుతమున్న పోస్టు యొక్క స్కేల్‌లో ఒక ఇంట్రికెంట్ ఇచ్చి పదోన్నతి పోస్టులోని స్కేల్‌లో స్టేజీ అయన కాక పోయినా తదుపరి స్టేజి వద్ద నిర్ణయిస్తారు.

● రెండో ఐచ్ఛిక ప్రకారం ప్రస్తుత మున్న పోస్టులోని మూల వేతనం ఆధారంగా పదోన్నతి పోస్టులోకి వచ్చిన తేదినాడు తాత్కాలికంగా ఎఫ్ఆర్ 22 (ఏ1) ప్రకారం పదోన్నతి స్కేల్‌లో తదుపరి స్టేజి వద్ద నిర్ణయించారు. మాస్టర్ స్కేల్ వచ్చిన తర్వాత ఈపద్ధతి ప్రకారం వార్షిక హెచ్చింపుతో పాటు రెండు ఇంక్రిమెంట్లు లభిస్తాయి. అంటే ఇంక్రిమెంట్ తేదీ నాటికి ఐచ్ఛికం తెలిపిన మూడు ఇంక్రిమెంట్లు వచ్చును. సంబంధిత ఉద్యోగి ఐచ్ఛికము తెలిపినచో డ్రాయింగ్ అధికారి ఆలోచించి ఉద్యోగికి లాభమయ్యే రీతిన వేతన నిర్ణయం జీఓ ఎంఎస్ నంబర్ 145 మే 19, 2009 ప్రకారం జరిపించవచ్చును.

● తదుపరి వార్షిక హెచ్చింపు తేది ఎఫ్ఆర్ 22 (బీ) ప్రకారం వేతన నిర్ణయం జరిగినచో ఒక సంవత్సరం త ర్వాత వార్షిక హెచ్చింపు లభిస్తుంది. ప్రభుత్వ మేమో నంబర్ 14845/ ఎఫ్‌పీ, 1(2) /2003 జనవరి 18, 2014 ప్రకారం ఎస్‌పీపీ -11 ప్రయోజనం పొందుతూ రెండో మరియు మూడో పదోన్నతి పొందినప్పుడు ఎఫ్ఆర్ 22(బీ) ప్రకారం పదోన్నతి పోస్టులో వేతనాన్ని న్ణియిస్తారు.

1న ఖిలాఫతX దివస్‌గా ప్రకటించాలి

● సీపీఎస్ జిల్లా నాయకుడు పాశం గోపాల్ డిమాండ్

లీడర్ వాయిస్



నవాబ్‌పేట: 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియమితులైన కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులకు పాత పెన్షX విధానం అమలు చేయాలి. పెన్షX అనేది రెండు మూడు దశాబ్దాలుగా ఉద్యోగి చేసిన సేవలకు ప్రభుత్వం ఇచ్చే బహుమానం. కానీ పాత పెన్షX విధానాన్ని రద్దు చేయడంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. పెన్షX పై ఆర్థిక, వృద్ధాప్య భద్రత కలిగి ఉంటుంది. ఉద్యోగి ప్రాథమిక హక్కు. సీపీఎస్ విధానాన్ని అమలులోకి తేవడం వల్ల ఎన్నో ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు ఎన్నో విధాలుగా లబ్ధిపొందే అవకాశం ఉంది. నూతన పెన్షX విధానాన్ని రద్దు చేసి పాత పెన్షX ను అమలు చేయాలి. అందులో భాగంగానే ఉద్యోగులు సెప్టెంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా ఖిలాపతX దివస్‌గా సామూహిక సెలవులు ప్రకటించాలి.

బైకు, డీసీఎం ఢీ - ఇద్దరు యువకుల మృతి



బైకు, డీసీఎం ఢీ కొన్న సంఘటనలో మృతిచెందిన యువకులు

జడ్చర్ల: పాలకేంద్రంలో పనిచేస్తూ రోజు వారిగా పాలు పోసి వస్తున్న ఇద్దరు యువకులు మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో జడ్జర్ల మండలం నాగసాల గ్రామ సమీపంలో మృతి చెందారు. బాదేపల్లి నిమ్మబావిగడ్డ ప్రాంతానికి చెందిన సాయి, రామకృష్ణలు మండలంలోని ఆలూరు గ్రామంలోని ఓ డెయిరీలో పనిచేస్తున్నారు. రోజుమాదిరిగానే ద్విచక్రవాహనంపై పాలక్యానులు తీసుకుని, జడ్చర్లలో పాలకేంద్రంలో పాలుపోసి తిరిగి నాగసాలకు వస్తుండగా ఎదురుగా వస్తున్న డీసీఎం ఢీ కొట్టింది. ఈసంఘటనలో 18 సంవత్సరాల యువకులు, వరుసకు సోదరులయిన సాయి, రామకృష్ణకు తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. సంఘటన స్థలానికి జడ్చర్ల ఎస్ఐ లక్ష్మీనరసింహ చేరుకుని, ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం కోసం బాదేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని ఎస్ఐ తెలిపారు.

నగర పంచాయతీ అవినీతిపరుల అరెస్టు

● రూ.80లక్షల ప్రజాధనం దుర్వినియోగం ● నిందితుల్లో పేట ఏఈ



విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ బాలకోటి

అయిజటౌన్: అయిజ నగర పంచాయతీలో అవినీతికి పాల్పడిన వ్యక్తులను ఆడిట్ ఆధారంగా అరెస్టు చేసినట్లు డీఎస్పీ బాలకోటి తెలిపారు. మంగళవారం అయిజ పోలీసుస్టేషX లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ అయిజ నగరపంచాయతీలో పలు అవినీతి, అక్రమాలు జరిగాయని ఇంచార్జ్ కమిషనర్ యాదగిరి ఫిర్యాదు మేరకు తమ సిబ్బంది రంగంలోకి దిగి పలు అంశాలపై విచారణ చేసినట్లు పేర్కొన్నారు. ఎలాంటి పనులు చేయకుండానే బిల్లులు డ్రా చేసినట్లు తెలిసిందని వాయన చెప్పారు. 2015-16లో రూ.80లక్షలకు పైగా ప్రజాధనం దుర్వినియోగమైనట్లు ఆయన తెలిపారు. ప్రజాధనాన్ని సీసీరోడ్లు, డ్రైనేజీలు, ఎస్సీ కాలనీలో కంపౌండ్‌హాల్ నిర్మాణం, టీచర్స్ కాలనీలో సంపు నిర్మాణాలు జరిపినట్లు నకిలీ పత్రాలను సృష్టించినట్లు తెలిపారు. అంతేకాకుండా తాగునీటి సంపు, పైపులైన్ల నిర్మాణం పనులలో అవకతవకలు జరిగాయన్నారు. ఇందులో రూ.25లక్షలతో పనులు ప్రారంభించి పూర్తికాకుండానే బిల్లులు డ్రా చేసినట్లు తెలిపారు. మరో రూ.44లక్షల పనులకు సంబంధించి రికార్డులు లేనట్లు వెల్లడయిందన్నారు. మరో రూ.7లక్షల పనులు చేయకుండానే డ్రా చేసినట్లు తెలిపారు. ఇలాంటి అవినీతి లీలలు ఇంకా బటట్టబయలయ్యే అవకాశం ఉందని అన్నారు. పై విషయాలను దృష్టిలో ఉంచుకుని ఇంచార్జ్ కమిషనర్ యాదగిరి ఫిర్యాదు మేరకు నారయణపేట ఏఈ ఖాజాహుసేన్, మయూరి కన్స్‌స్ట్రక్షన్ కాంట్రాక్టరు అధినేత వెంకటసుబ్బారెడ్డి, సబ్ కాంట్రాక్టర్లు గోవింద్, జొన్ను వెంకట్రాములను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి ఆధారంగా మరిన్ని వివరాలు సేకరించి అక్రమాలకు పాల్పడిన వారిని అరెస్టు చేస్తామని హెచ్చరించారు. మోసానికి పాల్పడిన వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సీఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐ బాలవెంకటరమణలు ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

● పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

రాజేంద్రనగర్: పాలమూరుకు నీటి వాట విషయమై నిర్వహించిన ధర్మాగ్రహ ధర్నా శిబిరంలో పాల్గొని నిరంకుశ ప్రభుత్వంపై నిరసన తెలిపిన ప్రజలకు పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గంలో ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున ధర్నా శిభిరంలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. కృష్ణ పరివాహక ప్రాంతంలో ఎక్కువ నీరు అనుభవిస్తున్న నల్గొండ జిల్లాకే నీరంతా తరలించేందుకు ప్రభుత్వం తెగబడుతుందని విమర్శించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

జోగినీ వ్యవస్థను నిర్మూలిద్దాం

- ప్రభుత్వ సహకారం ఉంటుంది : కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: జిల్లాలో జోగినీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలిద్దామని కలెక్టర్ డి.రోనాల్డ్‌రోస్ పిలుపునిచ్చారు. అందుకు ప్రభుత్వ సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని సూచించారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని జోగినుల లిస్టు ఇవ్వాలని సూచించారు. వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సాంఘిక దురాచారంగా భావిస్తున్న ఈ వ్యవస్థను రూపుమాపడంలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జోగినుల సొసైటీ ద్వారా కొనుగోలు చేసిన 30 ఎకరాల భూముల్లో కూరగాయల సాగుపై వారికి అవగాహన కల్పించాలన్నారు. వారి పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పిస్తామన్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సభ్యులు మాట్లాడుతూ 20 నుంచి 35 ఏళ్ల మహిళలకు ఆసక్తి ఉన్న పనులపై శిక్షణ ఇస్తామన్నారు. వైద్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సీహెచ్ అంజలి డెవిస్, జీవలైన్ కుమార్, జోగినుల జిల్లా అధ్యక్షురాలు హాజమ్మ పాల్గొన్నారు.

జోరు వాన

- జిల్లా అంతటా భారీ వర్షం
- మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లోకి నీరు
- ఆనందంలో అన్నదాత

మహబూబ్‌నగర్: వరుణుడు కరుణించాడు. మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా వానలు కరుస్తుండడంతో అన్నదాత హర్షం వ్యక్తం చేస్తున్నాడు. రోజంతా కురిస్తున్న వర్షాలు నేల తడిసి ముద్దవుతోంది. కాలం పోయిందనుకుని ఆశలు వదులుకుంటున్న సమయంలో వర్షాలు కురుస్తుండడంతో పంటలకు ఊరట లభిస్తోంది. వాడుతున్న పంటలు పచ్చగా కళకళలాడుతున్నాయి. మరో రెండు రోజులు ఇదే రకంగా వానలు పడితే చెరువుల్లోకి భారీగా నీరు చేరే అవకాశం ఉంది. ఒకటి రెండు మండలాలు మినహా మిగతా అన్ని మండలాల్లోనూ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పత్తి, మొక్కజొన్న, మిర్చి, కంది, జొన్నపంటలకు మేలు జరుగుతోంది. ఈ వర్షాలకు ఈ నెలలో సాధారణ వర్షపాతం నమోదైంది. ఈ నెలలో సగటున 123.9 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, ఇప్పటిరకు 115.9 మిల్లీ మీటర్లు కురిసింది. జిల్లాలో 7 మండలాల్లో సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదవగా, 12 మండలాల్లో సాధారణ వర్షం కురిసింది. 4 మండలాల్లో సాధారణం కన్నా తక్కువగా, మరో మూడు మండలాల్లో అతి తక్కువగా వర్షం పడింది. మంగళవారం దామరగిద్దలో 7 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ అర్బన్ లో 7 సెం.మీ, జడ్చర్లలో 6.4, నవాబ్‌పేటలో 5.9, భూత్పూర్‌లో 5.4, కోయిలకొండలో 5.3, మక్తల్‌లో 5.4, మాగనూర్‌లో 5, హన్వాడలో 4.8, నారాయణపేటలో 4.5, రాజాపూర్‌లో 3.9, దేవరకద్రలో 3.7, నర్వలో 3.9, మద్దూర్‌లో 3.5, బాలనగర్‌లో 3.5, గండీడ్‌లో 3.6, అడ్డాకులలో 3.3, మహబూబ్‌నగంర్ రూరల్‌లో 3.4, మిడ్జిల్‌లో 3.1 సెంటీ మీటర్లు వర్షపాతం నమోదైంది.

సాధారణం కన్నా ఎక్కువ

జిల్లాలోని నవాబ్‌పేట, దేవరకద్ర, దామరగిద్ద, మాగనూర్, మఖ్తల్, నర్వ, ధన్వాడ మండలాల్లో సాధారణం కన్న ఎక్కువ వర్షపాతం నమోదైంది.

సాధారణం

జిల్లాలో నారాయణపేట, ఉట్కూర్, సీసీకుంట, కోయిలకొండ, మద్దూర్, కోస్గి, గండీడ్, అడ్డాకుల, భూత్పూర్, మహబూబ్ నగర్ అర్బన్ , రాజాపూర్, జడ్చర్ల మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మిడ్జిల్, బాలానగర్, మహబూ బ్‌నగర్ రూరల్, హన్వాడ మండలాల్లో సాధారణ కన్న తక్కువ, క్రిష్ణ, మరికల్, ముసాపేట మండలాల్లో అతితక్కువ వర్షపాతం నమోదైంది.

కూలిన ఇండ్లు

- నేలకొరిగిన వరి పంట
- నవాబ్‌పేటలో రోడ్డుపై విరిగి పడ్డ మర్రి చెట్టు

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జిల్లాలో మూడు చోట్ల ఇండ్లు కూలిపోయాయి. ధన్వాడలో వరి పైరు నేలకొరిగింది. నవాబ్‌పేటలో మర్రి చెట్టు రోడ్డుపై విరిగి పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. వర్షాలకు రైతులు హర్షం వ్యక్తం చేస్తుండగా, పలు చోట్ల ఇబ్బందులు ఎదురయ్యాయి.



బాధితుడితో మాట్లాడుతున్న వీఆర్‌ఓ వెంకట్‌రెడ్డి

భూత్పూర్‌లో కూలిన ఇల్లు

భూత్పూర్: మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని దళిత కాలనికి చెందిన గడ్డం రాములుకు మట్టి మిద్దె సోమవారం అర్ధరాత్రి కూలింది. వర్షానికి ఇల్లంతా తడిసిపోవడంతో రాములు, అతని భార్య బచ్చమ్మ ఇంట్లోంచి బయటికి వచ్చారు. వారు వచ్చిన వెంటనే ఇల్లు కూలింది. ఇల్లు లేక నిరాశ్రయులం అయ్యామని రాములు కంటతడి పెట్టారు. వీఆర్‌ఓ వెంకట్‌రెడ్డి ఇంటిని పరిశీలించారు.

విరిగిపడ్డ మర్రి చెట్టు



నవాబ్‌పేట: మండలంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో మహబూబ్‌నగర్ - నవాబ్‌పేట రహదారిపై మంగళవారం పల్లుమర్రి దగ్గర ఉన్న మర్రిచెట్టు విరిగి రోడ్డుపై పడింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఆర్అండ్‌బీ చెట్టును తొలగింపజేశారు.

నేలకొరిగిన వరి

- మెట్ట పంటలకు ఊరట

ధన్వాడ: వర్షానికి ధన్వాడ బోడ కుర్మయ్య, పంది రాంచంద్రయ్య వరి పంటలు నేల కొరిగాయి. చేతికొచ్చిన పంట నేలపాలవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండాపూర్, హనుమాన్ పల్లి, చర్లపల్లి గ్రామాల్లో మాత్రం ముసురు వర్షం కురిసింది. ఈ వర్షంతో ఆముదం, కంది, పత్తి పంటలకు ఊరట లభించింది.

ఊట్కూర్, పులిమామిడిలలో..

ఊట్కూర్: ముసురు వానకు ఊట్కూర్ కుర్వ రామ కిష్టప్ప ఇల్లు సోమవారం రాత్రి కూలింది.



ఊట్కూర్‌లో కూలిన ఇల్లు

కిష్టప్ప రేకులషెడ్‌లో నిద్రిస్తుండగా మట్టి మిద్దె కూలిపోయింది. బైకుతో పాటు ఇతర వస్తువులు ధ్వంసమయ్యాయి. జడ్పీటీసీ సూర్యప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీ గోవిందప్ప బాధితుడితో మాట్లాడి ఎమ్మెల్యేకు సమాచారం మందించారు. బాధితుడికి బియ్యంతో పాటు రూ.5 వేలు తక్షణ సహాయం అందించాలని ఎమ్మెల్యే చెప్పినట్లు నాయకులు తెలిపారు.

- పులిమామిడి గ్రామం డ్యాటా ప్రాంతంలో నివాసముంటే లింగప్ప మట్టి మిద్దె కూలింది. దాంతో బియ్యం, సామగ్రి తడిసిపోయాయని బాధితుడు తెలిపాడు. గ్రామ సర్పంచ్ జ్యోతి, కార్యదర్శికి విషయాన్ని తెలిపినట్లు చెప్పాడు.

గూడెబల్లూర్‌లో..

కృష్ణ: మండలంలోని గుడెబల్లూర్ గ్రామానికి చెందిన కాకి తాయప్ప ఇంటిగోడ సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కూలింది. కుటుంబ సభ్యులు ఇంట్లో నిద్రిస్తుండగా గోడ కూలింది. అందరూ బయటికి రావడంతో ప్రమాదం తప్పింది. గోడ కూలడంతో రోడ్డు పడ్డారని, ప్రభుత్వం ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని సర్పంచ్ అంబ్రేష్ కోరారు.

అదుపుతప్పి లారీ బోల్తా

గండీడ్: అదుపుతప్పి ఓ లారీ బోల్తాపడి డ్రైవర్, క్లీనర్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే మంగళవారం ఉదయం విశాఖపట్టణం నుంచి సేడం వైపు బొగ్గులోడుతో వెళుతున్న లారీ గండీడ్ సమీపంలో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో డ్రైవర్, క్లీనర్‌లు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. సుమారు 2 లక్షల వరకు ఆస్తినష్టమైనట్లు బాధితులు తెలిపారు.

హన్వాడ బ్యాంకులో అపరిశుభ్రత

● మూత్రశాలలు లేక ప్రజల ఇబ్బందులు ●గుంతలు పడ్డ రోడ్లు ●గతంలో ముగ్గురి మృతి





అపరిశుభ్రతతో బ్యాంకుకు వెళ్ళే రోడ్డు, పెద్దదర్‌పల్లి సమీపంలో గోతులుపడిన రోడ్డు

హన్వాడ: చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ గుంతల మయంగా మారాయి. హన్వాడ నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిపై గోతులు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో పెద్దదర్‌పల్లి సమీపంలో రహదారిపైగోతులు పడటంతో వాహనాలు అదుపు తప్పి ముగ్గురు చనిపోయిన సంఘటన తెలిసిందే. ప్రస్తుతం అదే ప్రాంతంలో మళ్లీ రోడ్డుకు ఇరు వైపులా గుంతలు ఏర్పడటంతో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నదర్పల్లి గ్రామంలో, వెంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో కూడా గోతులు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం, ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి గోతులను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

అపరిశుభ్రత..

మండలకేంద్రంలోని బ్యాంకు సమీపంలోనే మలవిసర్జన చేస్తుండటంతో ఖాతాదారులు తీవ్రమైన ఇబ్బందులన ఎదుర్కొంటున్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల వారు కూడా రైతు సేవ సహకార సంఘం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాచీలకు తమ కార్యకలాపాల కోసం వస్తుంటారు. రెండు రోజుల నుంచి వర్షాలు కురవడంతో మరింత ఇబ్బంది మారిందని ఖాతాదారుడు వోపోయాడు. బ్యాంక్‌కు కంపౌండ్ వాల్ లేకపోవడంతో విశాలమైన స్థలం ఉండటంతోనే గ్రామ ప్రజలు మల విసర్జన చేస్తున్నారని ఖాతాదా రులు అంటున్నారు. స్వచ్ఛభారత్ ద్వారా ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, బ్యాంకు సేవల కోసం వచ్చిన ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

హన్వాడలో గణేష్ నిమజ్జనం



హన్వాడలో నిమజ్జనానికి వెలుతున్న గణనాథులు

హన్వాడ: మండల కేంద్రంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం సాయంత్రం వరకు గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. బ్యాండ్ మేలాలు, మైక్‌సెట్‌లతో యు వకులు నృత్యాలు చేస్తూ వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. సల్లోనిపల్లితో పాటు మరికొన్ని గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమాలను కొనసాగించారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియామకం



బాలకిష్టయ్య

హన్వాడ: బీజేపీ దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిర్మలగిరి సర్పంచ్ బాలకిష్టయ్యను నియమించారు. అసెంబ్లీ నియెజకవర్గ అధ్యక్షుడిగా గతంలో పని చేసినందుకు జిల్లా కమిటీ గుర్తించి జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తానని బాలకిష్టయ్య చెప్పారు. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ ఆయనను నియమించడం పట్ల పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య, రాములు, సుదర్శన్ రెడ్డి, రాజు, శ్రీనుతో పాటు పలువురు బీజేపీ నాయకులు మం గళవారం ఒక ప్రకనటలోహర్షం వ్యక్తంచేశారు.

రుబెల్లా టీకాలను వేయించండి

● ఎంపీపీ శాంతి రంగ్య



టీకాలను వేస్తున్న వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు

గండీడ్: తట్టు, రుబెల్లా టీకాలను ప్రతి ఒక్కరికి వేయించాలని ఎంపీపీ శాంతిరంగ్య సూచించారు. మంగళవారం కంచెన్ పల్లి పాఠశాలలో తట్టు, రుబెల్లా టీకాలను వేయించారు. ఆమె మాట్లాడుతూ తట్టు ప్రాణాంతకమైన వ్యాధి అని, దాని నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ టీకాలను తొమ్మిది నెలల నుంచి 16 సంవత్సరాలలోపు వయసు వారందరికి తప్పక వేయించినట్లైతే వ్యాధి నిర్మూలనకు కృషి చేసినవారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, మండల కో-ఆప్షన్ ఎస్‌కె.రహీమ్, ఎంపీటీసీ అక్బర్, సూపర్‌వైజర్ జయమ్మ, పీహెచ్ ఎం పద్మ, హెచ్ ఈఓ రవి కుమార్, హెచ్ ఏ సత్యమ్మ, పాఠశాల హెచ్ ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'కార్మికులు సేవా దృక్పథంతో పని చేయాలి'

నారాయణపేటటౌన్: ఆర్టీసీ కార్మికులు సేవా దృక్పథంతో పని చేయాలని టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ ఉద్యోగి పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు. కార్మికుల జీతభత్యాలు పెంపునకు కృషిచేస్తామని, కార్మికులకు న్యాయం చేస్తామన్నారు. కార్మికుల కృషితోనే సంస్థ కొన సాగుతుందన్నారు. కార్మికులపై టీటీఐ అధికారుల వేధింపులను అరికట్టేందుకు టీఎంయూ కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.

ఘనంగా గణనాథునికి నిమజ్జనం

గండీడ్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గండీడ్ మండలంలోని ఆయా గ్రామాల్లో మూడు రోజులగా ఘనంగా పూజలందుకున్న గణనాథులు నిమజ్జనానికి తరలి వెళ్ళాయి. మంగళవారం మండలంలోని నంచర్ల, గండీడ్, వెన్నచెడ్, రుసుంపల్లి, తది తర గ్రామాల్లో పలు వినాయక విగ్రహాలను నిమజనానికి తరలించారు. ఈ ఉత్సవాల్లో చిన్నారులు, యువకులు ఆటపాటలతో, భజనలతో గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేయడానికి తీసుకెళ్లారు. రుసుంపల్లిలో సుమారు వంద మంది చిన్నారులు నాలుగు విగ్రహాలను ఆట పాటలతో నిమజ్జనానికి తీసుకెళ్లారు.

కొత్తకోటలో అన్నదానం

కొత్త పేట, హన్వాడ: కొత్తపేట గ్రామంలో తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కన్వీనర్ రవి కుమార్, మండల కన్వీనర్ శ్యామ్, సర్పంచ్ తిరుపతమ్మతో పాటు వైస్ ఎంపీపీ దస్తయ్య పాల్గొని పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

బియ్యం సరఫరాపై నివేదికలు ఇస్తాం



బియ్యం నమూనాలను సేకరిస్తున్న అధికారులు

గండీడ్: మాడల్ పాఠశాలలకు సరఫరా అవుతున్న బియ్యాన్ని పూర్తిగా పరిశీలించి నివేదికలను ఉన్నతాధికారులకు అందిస్తామని విజిలెన్స్, ఫుడ్ కంట్రోలర్, సివిల్‌సప్లై అధికారులు అన్నారు. ఆంధ్రజ్యోతి జిల్లా టాబ్లాయిడ్‌లో బియ్యంలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి పాఠశాలలను సందర్శిస్తున్నారు. నాలుగు రోజుల క్రితమే విజిలెన్స్ అధికారి మల్లికార్జున్ చౌదరి పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఫిర్యాదుతో బియ్యాన్ని పరిశీలించారు. దానిలో భాగంగా మంగళవారం విజిలెన్స్ ఫుడ్ కంట్రోలర్ సివిల్‌సప్లై అధికారులు పాఠశాలను సందర్శించి బియ్యాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రతి బస్తాలోంచి స్యాంపిల్స్‌ను సేకరించి నాణ్యతలేని బియ్యంపై ఉన్నతస్థాయి అధికారులకు నివేదికలు అందిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి సత్యనారాయణ, ఫుడ్ కంట్రోలర్ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్, సివిల్‌సప్లై క్వాలిటీ కంట్రోలర్ కృష్ణమూర్తి, ఆర్‌ఐ గోవర్ధన్ , వీఆర్‌వో యాదిలాల్, పాఠశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంఆర్‌సీ కార్యాలయం ముందు నిరసన

హన్వాడ: సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం ఎంఆర్‌సీ కార్యాలయం ముందు పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు నిరసన తెలిపా రు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ మండల అధ్య క్షుడు అశ్వినిచంద్రశేఖర్ డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు పలువురు ఉపాధ్యా యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలన

చిన్నదర్పల్లి,హన్వాడ: చిన్నదర్పల్లిలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం పర్యటించారు. గణేష్‌కు పూజలు నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. భవనం శిథిలావస్థలో ఉందని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించగా దాని కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఉపాధిహామీ గురించి గ్రామస్థులతో చర్చించారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

రూ. 127కే విద్యుత్ కనెక్షన్

● ఏఈ రమేష్



హన్వాడ: కేంద్ర ప్రభుత్వం కొత్తగా దీన్ దయాల్ ఉపాధ్యాయ యోజన పథకం ద్వారా రూ.125లకే ఇంటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వనున్నట్లు హన్వాడ విద్యుత్ శాఖ ఏఈ రమేష్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

లబ్ధిదారులను ఎలా గుర్తిస్తారు?

గ్రామాల్లో పేదలను గుర్తించి వారి ఆధార్, రేషన్ కార్డుతో పాటు పంచాయతీ కార్యదర్శి ధృవీకరణతో గుర్తిస్తాం. 240 వాట్ల విద్యుత్ వాడే వారికి మాత్రమే ఈ కనెక్షన్ ఇస్తాం.

మీటర్ ఒకటేనే ఇతరసామాగ్రి ఇస్తారా?

మీటర్‌తో పాటు సర్వీస్ వైర్, ఒక బల్బు ఇస్తున్నాం.

ప్రజలకు అవగాహన కల్పిం చారా?

గ్రామాల్లో మా సిబ్బందితో అవగాహన కల్పించాం. విద్యుత్ కనెక్షన్ లేని వారు తక్కువగా ఉన్నారని ఈ పథకం ద్వారా అందరికి విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నాం.

విద్యుత్ సమస్యలు ఉన్నాయా.?

ప్రస్తుతం ఎలాంటి సమస్యలు లేవు. సిబ్బంది తక్కువగా ఉన్నందున కొద్దిగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

హన్వాడ మండల కార్యదర్శుల నెంబర్లు

గుడ్డి మల్కాపూర్	9581598168
వేపూర్	9505015454
కొత్తపేట్	9441030527
సల్లోనిపల్లి	7842949108
మునిమోక్షం	9505528829
బుద్దారం	9582394810
టంకర	9581598168
పొనగట్టుపల్లి	8106750019

హలో.. Hello Andhrajyothy

ఆంధ్రజ్యోతి

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటు న్నారా..
మాకు ఉప్పందించండి..

హన్వాడ	94411 66082
మహబూబ్‌నగర్ రూరల్	81067 53804
గండీడ్	96407 05466

జాతీయ క్రీడ హాకీని ఆదరించాలి

● వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి



ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి, విద్యార్థులు

వనపర్తి క్రీడావిభాగం: జాతీయ క్రీడ హాకీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఎమ్మెల్యే జిల్లెల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని క్రీడాదినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ధ్యాన్‌చంద్ బరిలోకి దిగితే ప్రత్యర్థులు బెదిరిపోయే వారని, బంతి చేతికి చిక్కితే నేరుగా గోల్‌లోకి నెట్టేవారన్నారు. అందుకే ఆయన్ని హాకీ మాంత్రికుడని పిలుచుకునేవారన్నారు. ధ్యాన్‌చంద్ జట్టులో ఉన్నప్పుడు ప్రపంచ హాకీ క్రీడలో భారత్ నెంబర్ వన్‌గా ఉండేదని అన్నారు. నేటి యువతరం కూడా ధ్యాన్ చంద్‌ను స్ఫూర్తిగా తీసుకొని హాకీ క్రీడకు పూర్వ వైభవం తీసుకుని రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళి అర్పించారు. స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, చిట్యాల మహాత్మా జ్యోతిరావ్ పూలే రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు క్రీడా దుస్తులు ధరించి పట్టణంలోని ప్రధాన దారుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి కళ్యాణ్‌రామ్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ సుధీర్‌రెడ్డి, పీడీ సురేందర్‌రెడ్డి, పీఈటీలు శిరీష, పద్మ, కోచ్ జావేద్, ఏవో రవీందర్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారి శ్రీనివాసరెడ్డి, బాలుర ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, క్రీడాకారులు పాల్గొన్నారు.

'విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దాలి'



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

వనపర్తి టౌన్: విద్యతో పాటు విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ శ్వేతామహంతి, ఎమ్మెల్యే చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాత మున్సిపాలిటీ స్థలంలో రూ. 21 లక్షల నిధులతో బాలభవన్ నిర్మాణానికి వారిరువురు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడలు,సాంస్కృతిక కళలపై శిక్షణ ఇవ్వాలన్నారు. అందులో భాగంగానే బాలభవన్ నిర్మాణం చేస్తున్నామన్నారు. బాలభవన్ నిర్మాణంతో ఎంతోమంది విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దే అవకాశం దక్కుతుందన్నారు.

బాలభవన్ అక్కడ నిర్మించొద్దు...

బాలభవన్ పాత మున్సిపాలిటీ స్థలంలో నిర్మిస్తే విద్యార్థులు శబ్దకాలుష్యం వల్ల ఇబ్బంది పడతారని మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ అన్నారు. బాలభవన్ భూమి పూజకు హాజరు కాకుండా ఆయనవెనుదిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బాలభవన్ నిర్మాణానికి దామోదర్‌తోట స్థలం అనువైనదని అక్కడ నిర్మించకుండ ప్రధాన రోడ్డు పక్కల నిర్మించడం మంచిదికాదన్నారు. పాత మున్సిపాలిటీలో బాలభవన్ కాకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్‌గౌడ్, కమిషనర్ శారద, తిరుమల్, వాకిటిశ్రీధర్, పాకనాటికృష్ణ, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

పాలమూరు రైతాంగంపై సీఎం వివక్ష

● నత్తనడకన పాలమూరు రంగారెడ్డి పనులు
● పరిశీలించిన నాగం జనార్దన్ రెడ్డి
● భూ నిర్వాసితులకు ఎకరాకు 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్

పెద్దకొత్తపల్లి/కోడేరు: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోత పథకం పనులు సీఎం కేసీఆర్ ఆలసత్వంతో నత్తనడకన కొనసాగుతున్నాయని, పాలమూరు రైతాంగంపై కేసీఆర్ వివక్ష చూపుతున్నాడని బీజేపీ జాతీయ నాయకుడు నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని కొత్తపేట శివారులో పాలమూరు రంగారెడ్డి టన్నెల్, కోడేరు మండలం తీగలపల్లిలో జరుగుతున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఒక వేయి 664.4 కోట్ల రూపాయలతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 18వ ప్యాకేజీ పనులు కొనసాగుతున్నాయన్నారు. రెండు సంవత్సరాల కాలంలో 1000 కోట్లు ఖర్చు చేయలేదన్నారు. కాళేశ్వరం, గుండ్లపోచమ్మ ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని హరీష్‌రావు, జూపల్లి కృష్ణారావులు ప్రాజెక్టు లపై శ్రద్ధ చూపడం లేదన్నారు. కేఎల్ఐ ప్రాజెక్టును నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాల్సి ఉండగా 14 సంవత్సరాలు పట్టిన నేటికి పూర్తి కాలేదన్నారు. మల్లన్నసాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్టుల నిర్వాసితులకు రూ.12 లక్షల పరిహారం చెల్లించి పాలమూరు రంగారెడ్డి నిర్వాసితులకు రూ.4లక్షలు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం లో భూములు కోల్పోతున్న వారికి రూ. 12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ ప్రాంత రైతుల పట్ల చూపుతున్న వివక్షత మూలంగానే ప్రాజెక్టులు అడ్డుకుంటున్నాం తప్ప ప్రాజెక్టుల నిర్మాణాలకు వ్యతిరేకం కాదన్నారు. తీగలపల్లి ఎదుల రిజర్వాయర్ పనులు 20 15లో ప్రారంభం అయ్యాయి అని ఈ ప్రాజెక్టు పనులకు సీఎం కేసీఆర్ రూ.4200 కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ ప్రాజెక్టు పనులు 30 నెలల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు ఆదేశించినా 15 నెలలు గడిచినా.. 50శాతం పనులు కూడా పూర్తి కాలేదన్నారు. భారత దేశంలో ఎవరూ 30 నెలల్లో పనులు పూర్తి చేసిన దాఖలాలు లేవన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు 3.50, 4.50, 5.50 లక్షలపరిహారం ఇస్తున్నారు అని ఆ పరిహారం ఏ మూల కు సరిపోదు అన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు రూ.12 లక్షల నుండి రూ.15 లక్షల వరకు ఇస్తున్నారు అని పాలమూరు వలస జిల్లా కావడంతో సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. నాగం వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగూరురావు నామోజీ, పాలమూరు జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, కొండయ్య, అర్జుం రవి, ప్రదీప్, అభిలాష్, కాశన్న, జిలాల శివుడు, రాజు, రాజశేఖర్, లింగస్వామి, చింతలపల్లి జగదీశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.



ప్రాజెక్టు పనులు పరిశీలన చేస్తున్న నాగం

పరిస్థితి అదుపులోకి..

● ఊట నీటిని బయటకు ఎత్తి పోసిన పంపులు
● మూడు 40 హెచ్‌పీ పంపులతో నీటిని బయటకు పంపించిన అధికారులు
● ఊపిరి పీల్చుకున్న ఇరిగేషన్ ఉన్నతాధికారులు

(ఆంధ్రజ్యోతి, గద్వాల): నెట్టెంపాడు మొదటి దశ -1 గుడ్డెందొడ్డి ఎత్తిపోతల పథకంలో డి వాటరింగ్ యూనిట్‌లో చేరిన మొత్తం నీటిని అదనపు పంపుల ద్వారా ఎత్తిపోయడంతో ఇరిగేషన్ ఉన్నతాధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మంగళవారం ఉదయం 8 గంటల వరకు మొత్తం నీటిని బయటకు తోడినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. దీంతో నెట్టెంపాడు గుడ్డెందొడ్డి ఎత్తిపోతల యూనిట్‌కు ప్రమాదం తప్పి పోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

కల్వకుర్తి నుంచి మూడు పంపులు..

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వద్ద ఉన్న మూడు 40 హెచ్‌పీ మోటర్లను సోమవారం సాయంత్రం గుడ్డెందొడ్డి యూనిట్‌కు తీసుకొచ్చి 6.30 గంటల నుంచి ప్రతి రెండు గంటలకు ఒక 40 హెచ్‌పీ పంపును అమర్చి నీటిని మొత్తం మంగళవారం ఉదయం 8 గంటల వరకు ఎత్తిపోసినట్లు ఈఈ చక్రధర్ తెలిపారు. అనంతరం తడిచిన పోయిన పంపుల్లోంచి మూడింటిని తొలగించి కొత్తగా మూడు పంపులను అమర్చినట్లు తెలిపారు. ఊటనీరు చేరిన వెంటనే కొత్త పంపులను ఆన్ చేసి డి వాటరింగ్ నీటిని బయటకు పంపిస్తామని తెలిపారు.

సెన్సార్ల పనితీరు విఫలమవడమే కారణం..

అండర్ గ్రౌండ్ ప్రాంతంలో చేరే ఊట నీరును ఎప్పటికప్పుడు బయటకు పంపడానికి గుడ్డెందొడ్డి ఎత్తిపోతల పథకంలో ఆరు పంపులు ఉంటాయి. పంపులకు అవసరమైన ఊటనీరు చేరడంతో ఆటోమెటిక్‌గా పంపులు నడుస్తాయి. ఈ పద్ధతిని సెన్సార్ పత్తి ఉంటారు. సెన్సార్ల వ్యవస్థ పూర్తిగా చెడిపోవడంతో పంపులు నడవ లేదు. దీంతో నాలుగున్నర మీటర్ల నీరు చేరి పంపులన్నీ నీటిలో మునిగిపోయాయి. ఆదివారం సాయంత్రం డివాటరింగ్ పంపులు నడవడం లేదని గమనించిన సిబ్బంది వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో కల్వకుర్తి వద్ద ఉన్న నాలుగు పంపులను తీసుకొచ్చి సోమవారం సాయంత్రం నుంచి నీటిని ఎత్తిపోసే ప్రక్రియ ప్రారంభించి మంగళవారం ఉదయానికి పూర్తి చేశారు.



పరిస్థితిని సమీక్షిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్

నీటిలో మునిగిన మోటార్లను బయటకు తీశారు..

ఊట నీటిలో మునిగిపోయిన ఆరు పంపుల్లోంచి మూడింటిని తీసి వేసి వాటి స్థానంలో అధికారులు మూడు కొత్త పంపులను అమర్చారు. మిగిలిన మూడింటిని కూడ బయటకు తీసి అవి పనిచేస్తాయా లేదో పరీక్షించనున్నట్లు అధికారులు తెలిపారు. డి వాటరింగ్ యూనిట్‌లో యథావిధిగా రోజువారీగా చేరే ఊట నీరు మాత్రమే చేరుతుందని, కొత్తగా ఎక్కడ లీకేజీలు లేవని పరీక్షల అనంతరం అధికారులు వెల్లడించారు.

నేటి సాయంత్రం నుంచి ట్రయల్ రన్..

డి వాటరింగ్ సమస్యను పూర్తి స్థాయిలో ఇరిగేషన్ అధికారులు సరి చేశారు. మరో పక్క గుడ్డెందొడ్డి నుంచి ఒక పంపును ప్రారంభించి ట్రయల్ రన్ చేయడానికి నిర్ణయించామని సీఈ ఖగేందర్ తెలిపారు. పై నుంచి ఒకే సారి వరద వచ్చినా నీటిని ఎత్తి పోయడానికి అవకాశం ఉంటుందనే భావనతో ఒక పంపును ట్రయల్ రన్‌ను చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా పరిషత్ చైర్మన్ సందర్శన..

గుడ్డెందొడ్డి ఎత్తిపోతల పథకంలో డి వాటరింగ్ వల్ల ఇబ్బంది తలెత్తిందనే విషయాన్ని తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ బండారి భాస్కర్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అధికారులను అడిగి పరిస్థితిని తెలుసుకున్నారు. సోమవారం గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ కూడ వెళ్లి విషయాన్ని సమీక్షించారు. గద్వాల ఎంపీపీ సుభాన్, ఇతర నాయకులు పరిశీలించారు. సీఈ ఖగేందర్ నిన్నటి నుంచి అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షించడంతో పాటు ప్రభుత్వానికి నివేదికలు పంపారు.

ముదిరాజ్‌ల ఐక్యతకు

ఉత్సవాలు నిర్వహించాలి

● ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్

పెదర: పండగలు, ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తే ముదిరాజ్‌లు సంఘటితమవుతారని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌లు అన్ని రంగాలలో రాణించాలంటే ఐక్యత ఎంతో అవసరమన్నారు. జిల్లాలో ముదిరాజ్‌లు ఎంతోమంది ఉన్నా వారు పూర్తి స్థాయిలో బయటకు రావడం లేదన్నారు. వివిధ రంగాలలో రాణిస్తున్నముదిరాజ్‌లు సంఘటిత శక్తిగా ఎదిగితే ముదిరాజ్‌లు ఏదైనా సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శిగా ఎన్నికైన ముదిరాజ్ తాలుకా అధ్యక్షుడు చంద్రమౌళితో పాటు జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రంగదాసు, మండల అధ్యక్షులు వెంకట్‌నారాయణ, అర్జునయ్య, శ్రీనివాసులు, నర్సింహ, వెంకట్రమణ, రామచంద్రయ్య, శ్రావణ్, తిరుపతి, అనిల్‌కుమార్, రవి, సాయికుమార్, అంజి, రమణ, గోవర్దన్‌లు ఉన్నారు.

విద్యుదాఘాతంతో

రెండు గేదెల మృతి

ఉప్పునుంతల: విద్యుత్ షాక్‌కు గురై రెండు గేదెలు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తోళ్ల తిర్పతయ్య తన వ్యవసాయ పొలంలో రెండు గేదెలను ఉంచగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బాధితుని సమాచారం మేరకు వీఆర్‌ఓ సుదర్శనాచారి పంచనామా నిర్వహించారు. రెండు గేదెల విలువ సుమారు రూ. 80 వేలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.

ఆంధ్రజ్యోతి
5
జడ్చర్ల
మహబూబ్‌నగర్ ♦ బుధవారం 30 ఆగస్టు 2017
జడ్చర్ల । నవాబ్‌పేట । బాలానగర్ । రాజాపూర్ । మిడ్జిల్

సినిమా గ్రేడ్

వెంకటరమణ: వివేకం
దేవి : ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర: జయజానకినాయక
శ్రీనివాస : అర్జుX రెడ్డి

● ఇంటర్వ్యూ

డీజేలను వినియోగిస్తే కేసులు

● జడ్చర్ల సీఐ గంగాధర్



జడ్చర్ల : వినాయక నిమర్జన కార్యక్రమంలో డీజేలను వినియోగిస్తే సీజ్ చేయడంతో పాటు, కేసులను నమోదు చేస్తామని సీఐ గంగాధర్ తెలిపారు. నిమర్జన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అమలుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు.

వినాయక నిమర్జన కార్యక్రమంలో డీజేలకు అనుమతి ఉందా.?

డీజేలకు అనుమతి లేదు. ఒకవేళ వినియోగించిన డీజేలను సీజ్ చేస్తాం. అలాగే కేసులను నమోదు చేస్తాం.

డీజేలకు అనుమతి ఎందుకివ్వడం లేదు?

సౌండ్ పొల్యూషన్‌తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం డీజేలను వినియోగించకుండా సాంప్రదాయబద్దంగా నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించింది. అందులో భాగంగానే డీజేలకు అనుమతి ఇవ్వడం లేదు.

బందోబస్తులో ఎంతమంది సిబ్బంది ఉంటారు.?

డీఎస్పీ భాస్కర్ పర్యవేక్షణలో ముగ్గురు సీఐలు, ఐదుగురు ఎస్సైలు, 14 మంది ఏఎస్సైలు, 75మంది పీసీలు, 30 మంది హోంగార్డులతో బందోబస్తు ఏర్పాటు చేశాం.

నిర్వాహకులు మీరిచ్చే సూచన.?

భక్తిభావంతో నిమర్జనానికి విగ్రహాలను తరలించాలి. మద్యం తాగడం, మత్తుపదార్థాలు తీసుకోకుండా, కేవలం భక్తి మార్గంలో నిర్వహించుకోవాలి.

పరిశుభ్రత నిధులు హాంఫట్

- రూ. 80 వేలు మింగేసిన మాజీ వైద్యాధికారి
- నోరు మెదపని వైద్యశాఖ
- అంటురోగాల బారిన గ్రామస్థులు

నవాబ్‌పేట: ప్రస్తుత సీజX లో గ్రామాల్లో అంటురోగాలు వ్యాపించకుండా ప్రభుత్వం ప్రతి ఏడాది ఇచ్చే శానిటేషX నిధులు స్వాహా అయ్యాయి. గ్రామాల్లో ఎలాంటి పరిశుభ్రత పనులు చేయకుండా వైద్యశాఖ సిబ్బంది ఈ నిధుల్లో చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణకు ప్రభుత్వం ఇచ్చే నిధులను పొదుపుగా ఖర్చుచేయాల్సిన సదరు అధికారి స్వాహా చేసినట్లు సమాచారం. అసలే పలు ఆరోపణలతో నిత్యం వార్తల్లో నిలిచే నవాబ్‌పేట ప్రభుత్వ ఆసుపత్రి నిధుల ఖర్చు విషయంలో మరోసారి అనుమానాలకు తావిస్తోంది. మండలంలో పేద ప్రజలకు నాణ్యమైన సర్కారు వైద్యం అందించేందుకు ఆసుపత్రికి ప్రతి ఏడాది చిన్నచిన్న మరమ్మత్తులు, ఇతర సామగ్రి కొనుగోలుకు ప్రతి ఏడాది రూ.80,500 నిధులు జిల్లా వైద్యశాఖ మంజూరు చేసింది. 2015-16కు సంబంధించి ఆసుపత్రి నిర్వహణ నిధులు అప్పట్లో ఇక్కడ పనిచేసిన ఓ వైద్యాధికారి ఎవరిని సంప్రదించకుండా రూ.80,500 నిధులు డ్రా చేసి తన సొంత అవసరాలకు వాడుకున్నట్లు సమాచారం. గతంలో ఆసుపత్రిలో తాగునీటి బోరు పాడైపోయినా మరమ్మతు చేయకపోవడంతో మంచినీరు లేదన్న సాకుతో ప్రసవానికి వచ్చిన ఓ మహిళను ఆసుపత్రి నుంచి గెంటివేశారు. దీంతో అప్పట్లో ఈ అంశం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. జిల్లా అధికారుల విచారణ అనంతరం సిబ్బందిని సస్పెండ్ చేశారు. అయినా ఆసుపత్రి సిబ్బందిలో ఎలాంటి మార్పు లేదు.



నవాబ్‌పేట ప్రభుత్వ ఆసుపత్రి

శానిటేషX నిధులు కడిగేశారు

ప్రజలను అంటురోగాల నుంచి కాపాడేందుకు ప్రభుత్వం ప్రతి ఏడాది పంచాయతీకి ఇచ్చే రూ.5వేలు స్థానికంగా ఉండే కార్యదర్శులు, ఏఎX ఎంలు స్వాహా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు పంచాయతీ కార్యదర్శులు, ఏఎX ఎంలు ఎలాంటి పనులు చేయకుండానే నిధులు డ్రాచేసి చెరీ సగం పంచుకుంటున్నట్లు సమాచారం. ఓవైపు వర్షాకాలం కావడంతో మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలతో గ్రామాలు అల్లాడుతున్నాయి. ఇదేమీ పట్టించుకోకుండా వైద్యశాఖ సిబ్బంది నిధులు కాజేయడం అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి నిధుల వినియోగంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

విచారణ జరిపిస్తాం: ఎంపీపీ శ్రీనివాస్

ప్రజలకు నిత్యం అత్యవసర సేవలు అందించే ఆసుపత్రిలో అక్రమాలకు తావివ్వరాదు. అలా జరిగినట్లయితే నిధుల వినియోగంపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతాం. తప్పుచేస్తే చర్యలు తప్పవు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

● సీఈఎస్ఈప రాష్ట్ర కార్యదర్శి విజయ్‌శ్రావణ్‌కుమార్

నవాబ్‌పేట: ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షX విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌సీఈఎస్ఈప రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు విజయ్‌శ్రావణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో సీపీఎస్ రద్దు, సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టాలంటూ స్థానిక ఉపాధ్యాయుల చేత సెలవు పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగులకు పాత పెన్షX విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అనిరుధ్‌రెడ్డి, యువజన సంఘం సభ్యులు

దసరా తరువాత సామాజిక సేవా కార్యక్రమాలు

● పారిశ్రామికవేత్త అనిరుధ్‌రెడ్డి

రాజాపూర్: జడ్చర్ల నియోజకవర్గంతో పాటు, గ్రామాల్లో ప్రజలెదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనిరుధ్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో దసరా తర్వాత నియోజకవర్గ గ్రామాల్లో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని యువ పారిశ్రామికవేత్త అనిరుధ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రంగారెడ్డిగూడలోని తన ఇంట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక సేవే ధ్యేయంగా అనిరుధ్‌రెడ్డి యువసేన పనిచేస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహాయంగా ఇప్పటికే రాజాపూర్‌తో పాటు, కుచ్చర్‌కల్, రంగారెడ్డిగూడ గ్రామాల్లో బోరుబావులు తవ్వించగా, నీరు సమృద్ధిగా వచ్చిందని తెలిపారు. మున్ముందు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతపరుస్తానని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ప్రశాంతX రెడ్డి, ప్రేమ్, భగవంతు, సత్యనారాయణ, రాములుగౌడ్, యాదగిరి, లక్ష్మినారాయణ, సంజీవ ఉన్నారు.

ఘనంగా ధ్యాన్‌చంద్ జయంతి

మిడ్జిల్: మండలంలోని బోయిన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడాదినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈవో పద్మతో పాటు, పలువురు ఉపాధ్యాయులు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో క్రీడా సామగ్రి కొనుగోలు కోసం క్లాస్‌మెట్ క్లబ్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు సత్యనారాయణశెట్టి, నరసింహ్మాస్వామిగుప్తలు రూ.5వేల విరాళాన్ని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణుమూర్తి, మధు, మురళిమోహన్, హనుమాన్‌సింగ్, వనజ, సునీత, పుష్పలత, క్యారలీన్, ఉప సర్పంచ్ బంగారు, ఎస్ఎంసీ చైర్మX సత్యనారాయణ తదితరులున్నారు.

రాజాపూర్‌లో: హాకీ ప్లేయర్ ధ్యాX చంద్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో జిల్లా పరిషతX ఉన్నత పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచX ఎం మాణిక్యప్రభు, ఉపసర్పంచు రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం

జడ్చర్లఅర్బన్: బాదేపల్లి బాలుర జడ్పీహెచ్ఎస్‌లో జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడాకారుడిని మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాల విద్యార్థి నరేశX గత సంవత్సరంలో పలు టోర్నమెంట్‌లలో పాల్గొని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బెంగుళూరు రీజియన్, కర్నూల్ సెంటర్‌లో శిక్షణకు ఎంపికయ్యాడు. కార్యక్రమంలో హెచX ఎం వివేకానంద, పీడీ మెర్సీఫ్రెంచ్, పీఈటీ మోయిన్, ఉపాధ్యాయులు గోవింద్‌నాయక్, వెంకటయ్య, జమీలాబేగం పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి మృతికి సంతాపం

మిడ్జిల్: ఈనెల పంద్రాగస్టున తన ఇంట్లో అకస్మికంగా మృతిచెందిన చిల్వేర్ ప్రభుత్వ పాఠశాల హెచX ఎం ప్రవీన్‌కుమార్‌ను స్మరిస్తూ మంగళవారం పాఠశాల ఆవరణలో సంతాపసభను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో పద్మ, జీహెచ్ఎంలు వెంకటరమణ, సుధాకర్, విద్యాకమిటీ చైర్మX రాజమల్లయ్య, ఉప సర్పంచ్ సత్యంగౌడ్, ఎంపీటీసీ సురేందర్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు జడ్చర్లలో వినాయక నిమర్జనం

జడ్చర్లఅర్బన్: బాదేపల్లి, జడ్చర్ల, కావేరమ్మపేటలలో ప్రతిష్ఠించిన వినాయకుల నిమర్జన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు వినాయక నిమర్జన కమిటీ అధ్యక్షుడు ఎడ్లశ్రీనివాస్‌గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని నాగసాల గ్రామ సమీపంలోని చెరువులో నిమర్జన ఏర్పాట్లను చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు దరఖాస్తుల వెల్లువ

నవాబ్‌పేట: మండలంలోని కారుకొండ గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం మంగళవారం పలువురు దరఖాస్తు చేసుకున్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచX లక్ష్మమ్మ, ఎంపీటీసీ నాగమణి, వీఆర్వో వెంకట్‌రెడ్డి తదితరులు దరఖాస్తులను స్వీకరించారు. గ్రామంలో ఇటీవల పర్యటించిన మంత్రి లక్ష్మారెడ్డి డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద 42 ఇండ్లు మంజూరు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింహులు, వడ్ల లక్ష్మయ్య, పరిగి గోపాల్, మైబు తదితరులున్నారు.

అంబేద్కర్ యూనివర్సిటీలో సెమిస్టర్ విధానం

జడ్చర్ల: జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో 2017-18 సంవత్సరంలో సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ అశోక్‌కుమార్ తెలిపారు. మంగళవారం అధ్యయన కేంద్రంలో అకడమిక్ కౌన్సిలర్‌లకు నిర్వహించిన సమావేశంలో ఛాయిస్ బెస్ట్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్) అంశంపై వివరించారు. గత విద్యాసంవత్సరానికి భిన్నంగా ఈ సంవత్సరంలో చేరే విద్యార్థులు బీఏ, బీకాం, బీఎస్సీలలో సబ్జెక్ట్‌లను ఎంచుకోవాలని సూచించారు. సెమిస్టర్ విధానంతో సిలబస్ భారం తగ్గుతుందని పేర్కొన్నారు.

సెప్టెంబర్ 7లోగా డిగ్రీ, పీజీ విద్యార్థులు అడ్మిషన్‌లు తీసుకోవాలి : అంబేద్కర్ యూనివర్సిటీలో చేరే డిగ్రీ, పీజీ విద్యార్థులు సెప్టెంబర్ 7లోగా అడ్మిషన్‌లు పొందాలని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ అశోక్‌కుమార్ సూచించారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా అడ్మిషన్ ఫీజును చెల్లించి అడ్మిషన్ పొందాలని సూచించారు.

పసిపాపను వదిలేసిన కసాయితల్లి

బాలానగర్: నాలుగు రోజుల వయసున్న పసిపాపను ఏమాత్రం కనికరం లేకుండా మండల కేంద్రంలోని ఈఎస్‌ఐ దవాఖాన సమీపంలోని చెట్ల పొదలలో ఓ కసాయితల్లి వదిలివేసిన దుశ్చర్య బాలానగర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం గుర్తు తెలియని ఓ తల్లి సుమారు నాలుగురోజుల వయసున్న పసిపాపను బట్టలలో ముదిరి ఈఎస్‌ఐ పక్కన గల గోడ సమీపంలో వదిలివెళ్లిపోయింది. పాప ఏడుపును విన్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పాపను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణ సంఘటనపై మండల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

వంట గది లేక.. మధ్యాహ్న కష్టం

ఆలూరు జడ్పీహెచ్ఎస్‌లో నిర్వాహకుల దిక్కుతోచని స్థితి

జడ్చర్లఅర్బన్: జడ్చర్ల మండలంలోని ఆలూరు జడ్పీహెచ్ ఎస్, ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన కష్టాలు ఎదురయ్యాయి. జడ్పీహెచ్ఎస్‌లో 200 మంది విద్యార్థులు చదువుతుండగా, ప్రాథమిక పాఠశాలలో 150మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరందరికీ పాఠశాల ఆవరణలోనే మధ్యాహ్న భోజన వంటకాలను ఏజెన్సీ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. వంటగది ప్రత్యేకంగా లేకపోవడంతో తాజాగా కురిసిన వర్షంతో ఏజెన్సీ నిర్వాహకులు వంటలు ఎక్కడ చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. ఓవైపు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్న తపన, మరోవైపు వర్షం పడుతుండడంతో వంట ఎక్కడ చేయాలో తెలియని పరిస్థితిలో చివరికి పాఠశాల ఆవరణలో ఉన్న మెట్ల కింద వంటలు వండారు. అధికారులు స్పందించి పాఠశాలలో వంటగది నిర్మాణం చేపట్టాల్సిన అవశ్యకతను గుర్తించాలని ఏజెన్సీ నిర్వాహకులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



ఆలూరు జడ్పీ హెచ్ఎస్‌లో వర్షం పడుతుండడంతో వంటలు ఎక్కడ చేయాలో దిక్కుతోచని స్థితిలో ఏజెన్సీ నిర్వాహకులు

ఎంఆర్ వ్యాక్సిX ను ప్రతి ఒక్కరికి వేయాలి

● జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రజిని

నవాబ్‌పేట: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిX ను 19సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా వేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రజిని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచX సీని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆమె వెంట డాక్టర్ విజయలక్ష్మి, సుధాకర్, రఘు తదితరులు ఉన్నారు.


విజేతలకు బహుమతులు పంపిణీ చేస్తున్న డీఎస్పీ

క్రీడలతో మనోధైర్యం

● పేట డీఎస్పీ

పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి

ధన్వాడ: క్రీడలతో విద్యార్థుల్లో శారీరిక, మానసిక ఉల్లాసం, జీవితంలో వచ్చే కష్టాలను ఎదుర్కొనే మనోధైర్యం పెరుగుతుందని పేట డీఎస్పీ పాల్వాయి శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. టీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో ధన్వాడలో హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని, జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించారు. ఖో ఖో, కబడ్డీలో గెలుపొందిన వారికి బహుమతులు అందచేయడానికి పేట డీఎస్పీ పాల్వాయి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పట్టణాల్లోని విద్యార్థుల కంటే గ్రామాల్లోని విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని అన్నారు. పట్టణ విద్యార్థులకు క్రీడాస్థలాలు లేక బట్టీ చదువులకే అంకిత మౌతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు అక్కడ ఉండే క్రీడా మైదానాల ద్వారా ఆ రంగంలో రాణి సున్నారని పేర్కొన్నారు. సీఐ సోమనాథం మాట్లాడుతూ విద్యార్థులు హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్, ఎవరెస్టును అధిరోహించిన పూర్ణను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పేట డీఎస్పీ, సీఐ, ధన్వాడ ఎస్ఐ జానకీరాంరెడ్డిలను సన్మానించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి షీల్డ్‌లను, బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీడీ సత్య భాస్కర్‌రెడ్డి, డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, ఇన్ చార్జి హెచ్ ఎం శ్రీనివాసులు, పీఆర్టీయూ నాయకులు తాటి నర్సప్ప, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రహమాన్ ఖాన్, పీఈటీలు నాగమణి, గజానంద్, శ్రీధర్‌గౌడ్, తిరుమలేష్, రాజు, చంద్రయ్య పాల్గొన్నారు.

నారాయణపేటలో...

నారాయణపేట: క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక క్రీడా మైదానంలో మంగళవారం వాలీ బాల్ పోటీలను నిర్వహించారు. వాలీబాల్ క్రీడాకారుడు సిద్రామప్పను పీఈటీలు సన్మానించారు. అనంతరం వాలీబాల్ క్రీడాకారులను బీజేపీ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రభాకర్ వర్దన్, స్ఫూర్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బోయ లక్ష్మణ్ క్రీడలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో పీఈటీలు అనంత సేన, రమణ, కనకప్ప, అక్తర్ పాషా, ఈదప్ప, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటటౌన్ లో..

ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా స్థానిక ఎస్ఎల్‌డీసీలో క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి నివాళిఅర్పించారు. అనంతరం స్పోర్ట్స్ డైరెక్టర్ సత్యభాస్కర్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజితసింహారెడ్డి, అధ్యాపక బృందం శేఖర్‌రెడ్డి, సుదర్శన్, జయపాల్‌రెడ్డి, దత్తూరావ్, రాఘవేంద్రకుమార్, హీర్యానాయక్ పాల్గొన్నారు.

దామరగిద్దలో

దామరగిద్ద: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కాన్ కుర్తిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 ఖోఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడలను నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు గ్రామ స్థాయి క్రీడలకే పరిమితం కాకుండా రాష్ట్రస్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజా మణి భీంరెడ్డి, వనజ దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ విజయ రాఘవ, పీడీ పరశురాం, రామ కృష్ణా రెడ్డి, వెంకట్‌రెడ్డి, శశిధర్; వెంకటప్ప, ప్రవీణ్, వేణుగోపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు



వినాయకుడి ముందు విద్యార్థుల కోలాటం , కొల్లంపల్లిలో ప్రత్యేక అలంకరణలో కేశవ శిశుమందిర్ వినాయకుడు

ధన్వాడ: మండలంలోని హనుమాన్ పల్లి, ధన్వాడలోని ఆపస్‌పల్లి వీధిలోని వివేక్‌ఫ్రెండ్స్, నాయిబ్రాహ్మణవీధిలో ప్రతిష్ఠించిన వినాయ కులను ఐదురోజుల పూజల అనంతరం మంగళవారం నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగిరెడ్డి, స్థానిక నాయకులు లక్ష్మీరెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మణ్‌రావ్, నర్సింహారెడ్డి, లక్ష్మయ్య, వేణుగోపాల్, గోపాల్, భగవంతు, గోపాల కృష్ణయ్య, హన్మంతు, నర్సిములు, పెద్ద అంజయ్య, చిన్న అంజయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్: మండలకేంద్రమైన మరికల్ నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి మంగళవారం నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకుడు అశోక్ కుమార్ జ్యోతి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొల్లంపల్లిలో..

నారాయణపేటరూరల్: మండల పరిధిలోని కొల్లంపల్లిలో మంగళవారం సాయంత్రం వినాయక నిమజ్జనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భజనలు, యువకుల నృత్యాలు, కోలాటాలు, నిమజ్జనోత్సవాలను హోరెత్తించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ సిద్దిమణెమ్మ, ఎంపీటీసీలు బస్వరాజ్, నీలమ్మ, కృష్ణనాయక్, వినాయక మండల నిర్వాహకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. బోయిన్‌పల్లి హరిజనవాడ, బోయ గేరిలతో పాటు అంత్వార్ అంజనేయ దేవాలయం తదితర గ్రామాల వినాయక మండపాల దగ్గర యువకులు అన్నదానాలు నిర్వహించారు.

5వ రోజు పూజలు

నారాయణపేటటౌన్: స్థానిక శక్తిపీఠంలో 5వ రోజు గణేష్ విగ్రహం వద్ద మంగళవారం స్థానిక ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ రామకృష్ణ శర్మ దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శక్తిపీఠం వ్యవస్థాపకుడు శాంతానంద్ పురోహిత్, భక్తులు పాల్గొన్నారు.

1నుంచి గోటూర్‌లో

భజన పోటీలు

ధన్వాడ: గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని వివేకానంద యువజన సంఘం వారు. మండలంలోని గోటూర్‌లో సెప్టెంబర్1న మండల స్థాయి భజన పోటీలను నిర్వహిస్తున్నారని ఆసంఘం అధ్యక్షుడు వెంకటయ్యమంగళవారం తెలిపారు.

నేటి నుంచి ఉపాధి గ్రామ సభలు

ధన్వాడ: సోషల్ ఆడిట్‌లో వచ్చిన విషయాలను ప్రజలకు వివరించేందుకు బుధవారం నుంచి వచ్చేనెల 4వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నారని ధన్వాడ ఎంపీ డీవో శశికళ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ బుధ వారం కంసాన్ పల్లిలో, ఈనెల 31న పెద్ద చింతకుంట, కిష్టాపూర్, రాకొండ, కొండాపూర్, హనుమాన్ పల్లి, పూసల్‌పాడ్ గ్రామాలలో, సెప్టెంబర్ 1న రాంకిష్టాయిపల్లి, గోటూర్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 2న ధన్వాడలో, 3న మరికల్, గున్ముక్ల, చర్లపల్లి, మందిపల్లి గ్రామాలలో, 4న ఎలిగండ్ల, పస్పుల, అప్పంపల్లి, తీలేర్, మాద్వార్ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

దామరగిద్ద: స్థానిక జడ్పీహెచ్ స్‌లోని 800 మంది విద్యార్థులకు రూ.8వేల విలువచేసే ప్లేట్లను మంగళవారం ఏబీవీపీ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీంద ర్‌నాథ్, ఎంపీపీ కిష్టప్పలు ఏబీవీపీ కార్యకర్తలు సాయికుమార్, వెంకటప్ప, హెచ్ ఎం రాజేందర్, ఎస్ఎంసీ చైర్మన్ వీరప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

దామరగిద్ద: కొత్త పెన్షన్ రద్దు పాత పెన్షన్ విధానం అమలు చేయాలనే డిమాండ్‌తో వచ్చేనెల 1న కలెక్టరేట్ ముట్టడిని అన్ని ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ నాయకులు సాయన్న, మధు, వెంకాన్యాయక్, బాలాజీ, మాణిక్‌లు కోరారు.

కస్తూర్బా పాఠశాలకు ఐదు ఫ్యాన్లు విరాళం

మరికల్: మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన కస్తూర్బా పాఠశాలకు మంగళవారం ఏబీవీపీ మండల కన్వీనర్ రాజేష్, యువక మండలి మాజీ అధ్యక్షుడు కుర్వ మల్లేష్ మంగళవారం ఐదు ఫ్యాన్లను ఎంఈవో మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవికి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బాల్ లింగయ్య, యువకులు జానకీ రాములు, నరేష్, శ్రీకాంత్, విజయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలు బలపడాలి

ఐకేపీ జిల్లా ఏజీఎం ఉదయ

నారాయణపేటరూరల్: ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గ్రామ మహిళా సంఘాలు అన్ని రంగాల్లో బలపడాలని జిల్లా ఏజీఎం ఉదయ అన్నారు. మంగళవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో గ్రామ మహిళా సంఘాల నిర్వహణపై గ్రేడింగ్‌ను కల్పించారు. ఈకార్యక్రమంలో ఐకేపీ మేనేజర్లు భాగ్యలక్ష్మీ, అన్నపూర్ణ, ఏసీ అరుణ, డీఎంజీలు రాములు, అంజనేయులు, ఏపీఎంలు నిర్మల, గోవిందు, కృష్ణవేణి, గోపాల్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెవెన్యూ సర్వే

నారాయణపేటరూరల్: మండల పరిధిలోని కోటకొండ, భైరంకొండ, జలాల్‌పూర్, తదితర గ్రామాల్లో రెవెన్యూ భూసర్వే మంగళవారం కొనసాగింది. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో రెవెన్యూ సెక్రటరీలో ఇంటింటికీ తిరిగి భూముల వివరాలను లబ్ధిదారుల నుంచి సేకరించారు.

కళాకారులకు అవమానం తగదు

● పేట డివిజన్ అధ్యక్షుడు ఆశప్ప

నారాయణపేటటౌన్: జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్న జానపద కళాకారుల జాత కార్యక్రమంలో నారాయణపేట కళాకారులకు అవమానం జరిగిందని పేట డివిజన్ అధ్యక్షుడు ఆశప్ప, ఉపాధ్యక్షుడు ఓబన్న, కార్యదర్శి మల్లేష్‌లు మంగళవారం ప్రకటనలో ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్‌లో నిర్వహిస్తున్న జానపద కళాకారుల కార్యక్రమంలో పేట కళాకారులకు పాటలు పాడేందుకు మహబూబ్ నగర్ డీపీఆర్వో అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని, కనీసం భోజన వసతి కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏకపక్ష నిర్ణయం తీసుకున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఇరిగేషన్ ఉద్యోగుల సామూహిక సెలవు

నారాయణపేటటౌన్: ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు పెడుతున్నట్లు టీఎస్‌సీ పీఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి కామర్తి రాజశేఖర్ తెలిపారు.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	అర్జున్ రెడ్డి
మహేశ్వరి	అనందో బ్రహ్మ
బాబా 70 ఎంఎం	జయ జానకి నాయక
బాబా 35 ఎంఎం	ఫిదా

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	50	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	60
పాలకూర	40	బీర్నీస్	60
క్యాబేజీ	40	క్యారెట్	60
వంకాయ	50	చౌళకాయ	40

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.30,100
కిలో వెండి	రూ.40,300

నియోజక వర్గంలో ప్రతి ఎకరాకు నీటిని అందిస్తాం

● ఎంపీ జితేందర్‌రెడ్డి

నారాయణపేట: పేట నియోజక వర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందు కెళ్తుందని ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేట నియోజక వర్గంలోని జాయమ్మ చెరువు డిజైన్ ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ చెరువు ఎత్తిపోతల పథకానికి భీమా బ్యాక్ వాటర్ ? లేక జూరాల బ్యాక్ వాటర్‌ను తీసుకురావాలా? అంశంపై సాధ్య అసాధ్యాలను ఇంజనీర్లతో పరిశీలించినట్లు ఎంపీ తెలిపారు. వచ్చే నెల 17నుంచి రైతు సంఘాల్లో గ్రామస్థాయిలో 15మందిని, మండలస్థాయి రైతు సంఘంలో గ్రామానికి ఒకరు చొప్పున రైతు సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయకుల మంటపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, శివకుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, ఏఎంసీ చైర్మన్ బండి వేణుగోపాల్, జడ్పీ కోఆప్షన్ ఎండీగౌస్, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు రాజావర్ధన్ రెడ్డి, సరాఫ్ నాగరాజు, శ్రీపాద్, ఘన్ శ్యాం, కన్న జగదీశ్ టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలి

● పేట న్యాయవాదులు

నారాయణపేటటౌన్: కోర్టు కేసుల తక్షణ పరిష్కారం పేరిట ఈనెల 4న తెలుగు రాష్ట్రాల్లో సివిల్, క్రిమినల్ కోర్టు జడ్జీలకు జారీచేసిన హైకోర్టు సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహారింప చేయాలని పేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంఘం పిలుపు మేరకు పేట అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాధులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. సెప్టెంబర్ 1న జూనియర్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో విధుల బహిష్కరణకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు వెంకట్రాములు గౌడ్, రఘువీర్ యాదవ్, ఆకుల బాలప్ప, చెన్నారెడ్డి, రాజేష్‌గౌడ్, మల్లికార్జున్, నారాయణ, నర్సిములు, విజయ్ భాస్కర్, నందు, రాజావర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో 37.6 మిల్లీమీటర్ల వర్షం

దేవరకద్ర: దేవరకద్ర మండలంలో 37.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ చిన్నకిష్టన్న తెలిపారు. మండలంలో చాలా రోజుల నుంచి వర్షాలు కురియక పోవడంతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. సోమవారం రాత్రి కురిసిన వర్షంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మినీ ఇంటర్వ్యూ

శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

● మూసాపేట ఎస్సై నరేంద్రుడు



మూసాపేట: శాంతిభద్రతల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకుండా వ్యవహరిస్తామని మూసాపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వై. నరేంద్రుడు తెలిపాడు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

నేను బాధ్యతలు చేపట్టిన వెంటనే రోడ్డు ప్రమాదాలపై సమీక్షించాను. మండలం వెంట జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తు తగు చర్యలు తీసుకుంటా.

దాబాల వద్ద అసాంఘిక కార్యకలాపాల మాటేమిటి?

జాతీయ రహదారి వెంట జానంపేట, మూసాపేట, వేముల స్టేజీ వద్ద దాబాలు ఎక్కువగా ఉన్నాయి. వాటిని నిర్దేశించిన సమయంలో మూయించి వేస్తాం. వైన్స్ షాప్ వద్ద మద్యం సేవించకుండా ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. రాత్రి వేళ్లలో జాతీయ రహదారి వెంట పర్యవేక్షణ చేస్తున్నాం.

ఇసుక అక్రమ రవాణ మాటేమిటి?

జిల్లాస్థాయిలో అక్రమంగా ఇసుకను తరలించకుండా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పాలమూరు శాండ్ పేరుతో నూతన విధానాన్ని తీసుకొచ్చారు. దీంతో అక్రమ రవాణకు ఆస్కారం తక్కువ. అయిన్నప్పటికి మండలంలోని పెద్ద వాగు నుంచి దొంగచాటుగా ఇసుకను తరలించడానికి ఎవ్వరైన ప్రయత్నిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. మండలం నుంచి ఎట్టి పరిస్థితిలో ఇసుక అక్రమ రవాణాను అనుమతించం.

డ్రంక్ ఆండ్ డ్రైవ్ మాటేమిటి?

జాతీయ రహదారిపై వాహనాలు వేగంగా వస్తుంటాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని రహదారిపై ప్రతి రోజు వాహనాల తనిఖీ చేపట్టడంతో పాటు మద్యం సేవించిన వారిపై చర్యలు తీసుకుంటాం. దీంతో పాటు రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా వాహనాలు నడిపితే జరిమానాలు వేసి కఠినంగా వ్యవహరిస్తాం. వాహన చోదకులు సైతం ఇందుకు సహకరించాలి.

కొనసాగుతున్న వినాయక పూజలు



అడ్డాకులలో పూజలు చేస్తున్న ఎగ్గని నర్సింహులు

అడ్డాకుల/ మూసాపేట/ దేవరకద్ర: మండలాల్లో వినాయక పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. గ్రామాల్లో వినాయకుల మండపాల వద్ద కొలాహలం నెలకొంది. శాఖాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మండపం ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. అడ్డాకుల మండలకేంద్రంలోని బీసీ కాలనీలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహం వద్ద మంగళవారం బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి ఎగ్గని నర్సింహులు పూజలు చేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు వేగనాథ్ తదితరులున్నారు. దేవరకద్ర మండలంలోని ఎస్సీ వాడలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద వైస్ ఎంపీపీ కొండచంద్రకళ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అంజన్ కుమార్‌రెడ్డి, దొబ్బలిఆంజనేయులు, చెన్నప్ప, ఎల్లప్ప, శ్యాం, ఆంజనేయులు, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భూత్పూర్: మండలంలోని పోతులమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు వినాయక చవితి పండుగ ప్రాముఖ్యత, ఆధ్యాత్మిక విషయాలు, చిత్రలేఖన, క్విజ్, మానవ విలువలపై పోటీలు నిర్వహించారు. ఈ పరీక్ష పోటీలను మండలంలోని ముత్యాలంపల్లి గ్రామానికి చెందిన సీతారామాంజనేయ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్రహ్మాచారి వెంకట్‌చరణ్ అధ్యాత్మికం, సోషల్ మీడియా ద్వారా కోల్పోతున్న మానవ విలువల గురించి వివరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వచ్చే నెల 3వ తేదీన బహుమతులను ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరళాజాయ్, ఉపాధ్యాయులు చలపతి, సౌరెడ్డి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించిన ఎంఈఓ

అడ్డాకుల: మండలంలోని రాచాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఛత్తీస్‌ఘడ్‌రాష్ట్రం దూర్గ్‌లో ఎం.అనిత, ఢిల్లీలో ఎం.మౌనిక, మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో నందిని రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించారు. మంగళవారం జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ముగ్గురు విద్యార్థులను ఎంఈఓ నాగయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో పాల్గొన్న, మెడల్స్ సాధించిన వారికి ప్రశంశా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మహబూబ్‌అహ్మద్, వెంకట్‌రెడ్డి, హన్మంతురెడ్డి, ఏ. విజయలక్ష్మి, నాగరాజు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు

దేవరకద్ర: నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్ రూం ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలోని 1400ల మంది పేద ప్రజలకు డబుల్‌బెడ్‌రూంలు మంజూరయ్యాయని తెలిపారు.

'విద్యుత్ ఏఈపై చర్యలు తీసుకోవాలి'

దేవరకద్ర: మండలంలో పని చేస్తున్న విద్యుత్ శాఖ ఏఈపై చర్యలు తీసుకోవాలని మండల టీఆర్‌ఎస్ నాయకుడు అంజన్ కుమార్‌రెడ్డి అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక వ్యవసాయ బోరు ఉండగా రెండు కనెక్షన్లు ఉన్నట్లు బిల్లులు ఇచ్చి బకాయిలు వసూలు చేస్తున్నారన్నారు. అనుమతి లేని కనెక్షన్లు చాలా ఉన్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరినా పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు స్పందించి ఏఈపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు

● విలేకరుల సమావేశంలో టీఆర్‌ఎస్ నాయకుల ఆగ్రహం



మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

భూత్పూర్: అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకుడు నాగం జనార్దన్ రెడ్డి ప్రాజెక్టుల విషయాల్లో అడ్డుపడుతున్నాడని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్, జెడ్పీటీసీ చంద్రమౌళి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్దన్ రెడ్డి కర్వెన రిజర్వాయర్ ప్రాజెక్టు పనులను పరిశీలించిన సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దీనికి గాను టీఆర్‌ఎస్ నాయకులు స్పందించి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అప్పట్లో నాగం జనార్దన్ రెడ్డి మంత్రిగా ఉండి ఒక్క ప్రాజెక్టు పనైనా తీసుకొచ్చారా? అని ప్రశ్నించారు. పదేండ్లు మంత్రిగా ఉండి జిల్లాకు నాగం ఒరగబెట్టింది ఏమిలేదని, ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక లేనిపోని గాలిమాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కరువు జిల్లా పాలమూరును ఆదుకోవాలన్న ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మిస్తుంటే చూసి ఓర్వలేక నాగం అడ్డుతగులుతున్నారన్నారు. ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని భూత్పూర్, దేవరకద్ర, అడ్డాకుల, సీసీకుంట, మూసాపేట, కొత్తకోట, వీటితో పాటు జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునీటిని అందివ్వాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎంతో శ్రమతో ముఖ్యమంత్రి దగ్గర మాట్లాడి ప్రాజెక్టును తీసుకొస్తే అవినీతి జరుగుతుందని ఆరోపించడం సరైన పద్ధతి కాదని టీఆర్‌ఎస్ నాయకులు హితవు పలికారు. వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి నాగం ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అంతా గమనిస్తున్నారని స్పష్టంచేశారు. విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నారాయణగౌడ్, మురళీధర్‌గౌడ్, రాము రాథోడ్, ఎంపీటీసీ రమేష్‌చందర్, శేఖర్‌రెడ్డి, పోలీస్ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భూత్పూర్: ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా ప్రకటించి నల్ల బ్యాడ్జీలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేపట్టబోతున్నట్లు టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మిర్జా కరిముల్లా, డి.ధనుంజయ్ పేర్కొన్నారు.

పోస్టాఫీస్ ద్వారా పెన్షన్ల పంపిణీ

సీసీకుంట: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం పోస్టాఫీస్ ద్వారా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా డీఆర్‌డీఏ అధికారిని శారద ప్రారంభించారు. కార్యక్రమంలో పోస్టల్ అధికారి ముంతాజ్‌అలీ, కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

మూసాపేట: మహ్మద్‌హుస్సేన్ పల్లి, వేముల గ్రామాల్లో మంగళవారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. అమ్మవారికి నైవేద్యాలతో కూడిన బోనాలను అలంకరించి మహిళలు పోచమ్మ దేవాలయాల వరకు ఊరేగింపుగా వెళ్లి దేవాతామూర్తికి నైవేద్యాన్ని సమర్పించారు.

గ్రామాల్లో ప్రారంభమైన వినాయక నిమజ్జనోత్సవం

చిన్నచింతకుంట: మండలంలో వినాయక నిమజ్జన కొలాహలం ప్రారంభమైంది. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ఐదు రోజులు కావడంతో మండలంలో వివిధ గ్రామాల్లో విగ్రహాలను నిమ్మజ్జనం చేసేందుకు భక్తులు ప్రత్యేక భజనలతో మేళ తాళలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. మండల కేంద్రంలో వందేమాతరం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకనగర్‌లోని మట్టి గణపతిని ఘనంగా నిమ్మజ్జనానికి తరలించారు.

ఉపాధ్యాయుల సామూహిక సెలవు

అడ్డాకుల: పాత పెన్షన్ విధానం సాధన కోసం ఉపాధ్యాయులు సామూహిక సెలవులకు సమాయత్తమయ్యారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కందూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాడికి సెలవు కోరుతూ లేఖను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీ పీఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు దుంకుడు శ్రీనివాస్, టీఎస్‌డీటీఏ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, పీఈటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు జహంగీర్‌ఖాన్ , విశ్వరూప, రవికుమార్‌గుప్తా, శాంతిశ్రీ, రాఘవేందర్, ఉపేందర్ ఠాగూర్, సుగుణ, బాబర్, శంకరయ్య పాల్గొన్నారు.

వేలంలో రూ. 46వేలు పలికిన వినాయక లడ్డు

భూత్పూర్: వినాయక నిమర్జనం వేడుకల్లో భాగంగా మండలంలోని కర్వెన గ్రామస్థులు వినాయకుని లడ్డు వేలంపాట నిర్వహించారు. గ్రామానికి చెందిన కారుకొండ మల్లారెడ్డి రూ. 46వేలతో లడ్డును వేలంపాట ద్వారా దక్కించుకున్నాడు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలోని వినాయక లడ్డు వేలంపాటలో ఇదే గ్రామానికి చెందిన నాగరాజు రూ. 12వేలతో దక్కించుకున్నాడు. ఇదే గ్రామంలో మరో చోట రూ. 5వేలతో తిరుపతయ్యగౌడ్ అనే వ్యక్తి దక్కించుకున్నాడు.

టీఆర్‌ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

భూత్పూర్: మండలంలోని కొత్త మొల్గర, తాటిపర్తి, గ్రామాలకు చెందిన మైనార్టీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్, నారాయణగౌడ్, జెడ్పీటీసీ చంద్రమౌళి పాల్గొన్నారు

అనుమానాస్పద స్థితిలో వసల కూలీ మృతి

చిన్నచింతకుంట: అనుమానస్పద స్థితిలో వలస కూలీ మృతిచెందిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతుని కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఉప్పరి బాబు(45) గుంపు మేస్త్రీ మహారాష్ట్రలోని పరుచూరి స్టేషన్ సమీపంలోని టీవీఎస్ కంపెనీలో కూలీ పనులు చేస్తుండే వాడు. ఆదివారం రాత్రి నైట్ డివ్యూటీ చేసి వస్తాననిచెప్పి సోమవారం ఉదయం అనుమానస్పదస్థితిలో మృతి చెందాడు. కంపెనీ వారు పోస్టుమార్టం నిర్వహించిన శవాన్ని గ్రామానికి పంపించడంపై కుటుంబీకులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. మృతునికి భార్య రాములమ్మ, కుమారుడు ఉన్నారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : లై

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	30	కాకరకాయ	40
టమాట	40	చౌవులకాయ	30
వంకాయ	40	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దుంగల్
మద్దూర్
సత్యనారాయణ :నేనే రాజు.. నేనే మంత్రి
కోస్గి
శ్రీలక్ష్మి : లై



సమావేశంలో మాట్లాడుతున్న రాగిని రాములు

చీమల దండులా ఉండాలి

- అప్పుడే సొసైటీల అభివృద్ధి
- రైతు అవగాహన సదస్సులో డీసీసీ రాగిని రాములు

నర్వ: చీమల దండులా రైతులు సంఘటితంగా ఉండి సహకరించినప్పుడే సహకార సొసైటీలు అభివృద్ధి చెందుతాయని రైతు అవగాహన సదస్సులో డీసీఓ రాగిని రాములు అన్నారు. మంగళవారం స్థానిక సహకార పరపతి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలోని నిర్వహించిన రైతు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సహకార సొసైటీలు అభివృద్ధి చెందాలంటే రైతులు రుణ బకాయిలు చెల్లిస్తు లావాదేవీలను సొసైటీ బ్యాంకుల్లోనే జరుపుకోవాలన్నారు. అంతకుముందు కోఆపరేటివ్ సొసైటీ శిక్షణ ప్రిన్సిపాల్ వెంకన్న రైతులకు లావాదేవీలు, సిబ్బంది పని విధానాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం డీసీఓ బ్యాంకు సిబ్బందికి సూచనలు, సలహాలు చేశారు. సమావేశంలో చైర్మన్ చుక్క లింగారెడ్డి, సీఈఓ ఉదయ్‌కుమార్, వీరభద్రయ్య, రాజు, డైరెక్టర్లు వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

'తెలుగుభాష పరిరక్షణ కోసం కృషి చేయాలి'

ఊట్కూర్: తెలుగు భాష పరిరక్షణ కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎంఈఓ వెంకటయ్య అన్నారు. మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగుభాష దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. గిడుగు రాంమూర్తి జన్మదినం సందర్భంగా తెలుగుభాష దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ప్రజలు మాట్లాడే భాషలోనే కవిత్వాలు ఉండాలని సూచించిన వ్యక్తి రాంమూర్తి అన్నారు. గిరిజనులకు వాడుక భాషలో విద్యాభ్యాసం నేర్పించారన్నారు. కార్యక్రమంలో గోపాల్‌గౌడ్, జగన్నాథ్‌రావు, చంద్రమౌళి, విశ్వనాథ్ నారాయణ, సక్సెనా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్ల ధర్నా

మక్తల్: రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, కార్మికులు స్థానిక తహసీల్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొండన్న మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి ఆటో, మోటారు కార్మికుల సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటుచేసి ఆర్థికంగా చేయూతనివ్వాలన్నారు. అనంతరం తహసీల్దార్ ఓంప్రకాష్‌కు వినతిని అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు గణేష్, అబీద్ ఉల్లా, శేఖర్, మంజూనాథ్, మైనొద్దీన్ , సంతోష్, ఖలీల్, రాము, రఫీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్లలో అభివృద్ధిని చేసి చూపించాం

- పనిపాట లేకనే ప్రతిపక్షాల విమర్శలు
- ఎంపీ జితేందర్‌రెడ్డి

మక్తల్: తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 60 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ మూడేళ్లలోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారని ఎంపీ జితేందర్‌రెడ్డి తెలిపారు. ప్రతిపక్షాలు ఎలాంటి పనిపాట లేకనే ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఇంట్లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంలో తెలంగాణ బిడ్డలకే ప్రభుత్వఫలాలు దక్కాలనే ఉద్ధేశంతో సీఎం కేసీఆర్ దాదాపు 75 సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. అదేవిధంగా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ మూడేళ్లలో పాలమూరు జిల్లాలో 7.50లక్షల ఎకరాలకు నీటిని అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పెండింగ్‌లో ఉన్న నెట్టెంపాడ్, కల్వకుర్తి, భీమా ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించామన్నారు. గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న నాయకులు ప్రజా సంక్షేమం కోసం ఏనాడైనా మాట్లాడారా? అని ఆయన ప్రశ్నించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ, ఎమ్మెల్యే

ప్రధాని మోదీ ఒరగబెట్టిందేమీ లేదు..
ఎమ్మెల్యే చిట్టెం

కేంద్రంలో ప్రధాని మోదీ ప్రజలకు ఇప్పటివరకు ఒరగబెట్టిందేమీ లేదని ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసినా బీజేపీ నాయకులు ధర్నాకు పూనుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రధాని జన్ ధన్ ఖాతాలను తెరిపించి ఇప్పటివరకు వాటిలో ఒక్కపైసా జమ చేయలేదని ఆయన ఆరోపించారు. సమావేశంలో మార్కెట్ చైర్మన్లు నర్సింహాగౌడ్, రాజేందర్, నాయకులు మహిపాల్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, కావలి శ్రీహారి తదితరులు పాల్గొన్నారు.

వినాయకుల పూజల్లో ప్రజా ప్రతినిధులు

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక నెహ్రూగంజ్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడిని ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డిలు మంగళవారం సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆజాద్‌నగర్ ఉమామహేశ్వర దేవాలయం, మారుతినగర్, నేతాజీనగర్‌లలో ప్రతిష్ఠించిన వినాయకులను వారు దర్శించుకున్నారు. వారి వెంట మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్ టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఘనంగా ధ్యాన్ చంద్ జయంతి

కృష్ణ: మండలంలోని కున్సి గ్రామ జడ్పీహెచ్ ఎస్‌లో హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడిన ఉపాధ్యాయులు క్రీడలతో కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ నర్సప్ప, ఉపాధ్యాయులు సంధ్య, మీనా, ఉదయశ్రీ, శివశంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జడ్పీటీసీ సూర్యప్రకాష్‌రెడ్డి, ఎంఈఓ వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ అరవింద్‌లు హాజరై, ధ్యాన్ చంద్‌కు నివాళ్లు అర్పించి, ర్యాలీని ప్రారంభించారు. నిడుగుర్తితో పాటు, చిన్నపొర్ల గ్రామంలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మారెడ్డి, జగన్నాథ్‌రావు, పీడీ నర్సిములు, పీఈటీలు పారిజాత, మౌలాలి, హిమాంశు, సంతోష్, చంద్రమౌళి, విశ్వనాథ్, సక్సెనా, రఘువీర్, నర్సిములు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్‌లో: ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గోపాలం ఆధ్వర్యంలో మంగళవారం మక్తల్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వందమంది విద్యార్థులు జాతీయ పతాకం, క్రీడాజ్యోతిని చేత పట్టుకొని ధ్యాన్ చంద్ అమర్ రహే అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఓంప్రకాష్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటేశ్వర్లు, పీఈటీలు అంబ్రేష్, రూప, జగదీశ్ , శ్రీలత, నవీన్ , ఆంజనేయులు, అక్షర, శాంతినికేతన్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

• ఇంటర్వ్యూ

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

- ఊట్కూర్ ఎస్సై విజయ్‌కుమార్



ఊట్కూర్ : వినాయక చవితి, బక్రీద్‌ను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై విజయ్ కుమార్ సూచించారు. మంగళవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

పండుగల సందర్భంగా ప్రజలకు మీరిచ్చే సందేశం.?

ప్రజలంతా స్నేహభావంతో కలిసి ఉండాలి. ఒకరినొకరు సహకరించుకుంటూ శాంతిభద్రతలను కాపాడాలి.

గణేష్ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేశారు.?

మండలంలో 130 విగ్రహాలు, ఊట్కూర్‌లో 21కు గాను 400 మంది పోలీస్ బలగాలు వచ్చాయి. ఆందోళనలు జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేశాం.

గ్రామ పోలీస్ వ్యవస్థ సరిగ్గా కొనసాగడం లేదంటున్నారు.?

స్థానిక పీఎస్‌లో నలుగురు పోలీసులు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. దీంతో ఆయా గ్రామాల్లో పోలీసులు లేక ఇబ్బంది ఏర్పడింది.

మండలంలో చోరీలు జరగకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఔసలోనిపల్లి, పెద్దజట్రంలో జరిగిన చోరీలకు సంబంధించి దొంగను పట్టుకున్నాం. వల్లంపల్లి, పడిగిమారిలో జరిగిన చోరీలకు సంబంధించి విచారణ చేస్తున్నాం. త్వరలోనే నిగ్గు తేలుస్తాం.

చోరీలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

షిఫ్టుల వారీగా పెట్రోలింగ్ చేపడుతున్నాం.

ఉన్నతాధికారుల నుంచి రెండుసార్లు ప్రశంసా పత్రాలు, అవార్డు వచ్చింది కదా.?

పీఎస్ మేజర్‌మెంట్‌తో పాటు, కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం, శాంతి భద్రతలను కాపాడడంలో ముందుండడంతో ఆగస్టు 15న అవార్డు వరించింది.

బ్రోకర్లను పెంచి పోషిస్తున్నది బీజేపీ నాయకుడే

- టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి

మాగనూర్: బ్రోకర్లను పెంచి పోషిస్తున్నది నియోజకవర్గ బీజేపీ నాయకుడే అని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని జడ్పీటీసీ ఇంట్లో జడ్పీటీసీ గిర్నె సరితతో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు విమర్శిస్తున్నారన్నారు. బ్రోకర్లను వెంట పెట్టుకొని తిరుగుతున్నది.., మక్తల్, మాగనూర్ బ్యాంకుల్లో బోగస్ పట్టా పాసు పుస్తకాలు సృష్టించి బ్యాంకుల ద్వారా లక్షలు కాజేస్తున్నది ఎవరో తెలియదా అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పక్కనున్న నాయకులను బ్రోకర్లు అనడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సమాధానం చెప్పడానికి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, రాంగోపాల్‌శెట్టి, సురేందర్‌గౌడ్, ఉజ్జెలి కృష్ణయ్య, రాంచందర్‌గౌడ్, వాకిటి శ్రీనివాసులు, పూలరాము, ఆనంద్‌గౌడ్, చంద్రశేఖర్, మాగనూర్, నేరేడ్‌గోం సర్పంచులు పూలావతి, ఊసెనప్పలు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

టీఆర్ఎస్ ప్రభుత్వంపై యువత అసంతృప్తి

- బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌సాగర్

మాగనూర్: తెలంగాణ ప్రభుత్వంపై నిరుద్యోగ యువత అసంతృప్తితో ఉన్నారని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్‌సాగర్ ఆరోపించారు. మంగళవారం ఆయన మాగనూర్‌లో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్లు కావస్తున్నా నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ఎన్నికలకు ముందు ప్రజలకు నీరు, నిధులు, నియామకమని వాగ్ధానాలు చేశారే తప్పా వాటిని నేటికీ అమలు చేయకుండా తుంగలో తొక్కారని విమర్శించారు. రానున్న 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మారెప్ప, ప్రధాన కార్యదర్శి నర్సిములు, నాయకులు అశోక్, భీంరాజు, భరత్ , తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేవైఎం నాయకులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతములు కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పురిటిలోనే తల్లీబిడ్డ మృతి

- కొడుకు కావాలన్న కోరిక తీరకుండానే
- పేదరికం, అవగాహన లేమే

కారణమన్న వైద్యులు

జడ్చర్ల : పురిటిలో తల్లీబిడ్డ మృతిచెందిన ఘటన జడ్చర్ల మండలం ఉదండాపూర్‌లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామస్థులు, వైద్యులు, అధికారులు తెలిపిన మేరకు... మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఉదండాపూర్ గ్రామానికి చెందిన చంద్రయ్య, అనంతమ్మ దంపతులు. వీరికి ఇద్దరు సంతానం. పెద్దకూతురు శిరీష (9వ తరగతి), చిన్నకూతురు భాగ్యలక్ష్మి (4వ తరగతి) ఉన్నారు. కాగా కొడుకు కావాలన్న ఆకాంక్ష దంపతులలో బలంగా ఉండడంతో కుటుంబనియంత్రణ ఆపరేషన్ చేయించకోలేదు. 11 సంవత్సరాల అనంతరం మళ్లీ అనంతమ్మ గర్భవతి అయ్యింది. పురిటినొప్పులు రావడంతో ఈ నెల 26న బాదేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. అనంతమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. జిల్లా ఆసుపత్రికి వెళ్లిన అనంతమ్మను పరిశీలించిన వైద్యులు, కడుపులో ఉన్న పిండం అడ్డం తిరిగిందని, వెంటనే హైదరాబాద్‌లోని మెటర్నటీ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో అనంతమ్మకు అత్యవసర చికిత్సను అందించేందుకు హైదరాబాద్‌లోని మెటర్నటీ ఆసుపత్రికి తరలించారు. ఆదివారం మెటర్నటీ ఆసుపత్రిలో వైద్యులు అనంతమ్మకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కాగా కడుపులో ఉన్న పిండం మూడ్రోజుల క్రితం మృతిచెందిందని వెల్లడించారు. వెంటనే సర్జరీ చేసి, పిండంను తొలగించాల్సిన ఆవశ్యకతను వివరించారు. సోమవారం సాయంత్రం అనంతమ్మకు సర్జరీచేసి పిండం తొలగించారు. సర్జరీ చేసిన 4గంటల అనంతరం తీవ్ర రక్తస్రావమై అదుపుకాకపోవడంతో మృతిచెందింది. మృతదేహాన్ని సోమవారం రాత్రి ఉదండాపూర్‌కు తరలించారు.



అనంతమ్మ (ఫైల్)

అనంతమ్మకు 9నెలలు నిండినా సాధారణ కాన్పు కోసం వేచిచూశారు. ఇదే సందర్భంలో స్కానింగ్ చేయాల్సిన అవసరం ఉండగా, బాదేపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లేనికారణంగా చేయించుకోలేదు. ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకునే స్థోమత లేకపోవడంతో వెనకంజవేశారు. దీంతో 9నెలలు నిండి, రోజులు గడిచాయి. సాధారణ కాన్పు అవుతుందన్న నమ్మకంలో ఉన్న దంపతులకు అదే శాపంగా మారడం, గర్భంలోనే బిడ్డ చనిపోవడం, సర్జరీ అనంతరం తీవ్రరక్తస్రావంతో తల్లి మృతిచెందింది. ఈ సంఘటనతో ఉదండాపూర్ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మణ్‌కు బంజార కీర్తిరత్న అవార్డు



లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: బంజారాబీజేమేళా- 2017కి గాను బంజార కీర్తిరత్న అవార్డు ప్రదానోత్సవం మంగళవారం హైదరాబాద్‌రవీంద్రభారతిలో జరిగింది. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పి.లక్ష్మణ్‌కు బంజారకీర్తిరత్న అవార్డును ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్, రామన్ మెగసేసే అవార్డుగ్రహీత రాజేంద్రసింగ్ అందించారు. గిరిజన సహకార సంస్థ చైర్మన్ గాంధీనాయక్, రిటైర్డ్ ఐపీఎస్ జగన్నాథరావు, బంజార సమాచార్ ఎడిటర్ వంశీనాయక్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

- శ్రీకాకుళం జిల్లా వాసిగా గుర్తింపు

దోమలపెంట: నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంటలో సోమవారం రాత్రి రాజ్‌కుమారి అలియాస్ స్నేహిత(21) అనే యువతి అనుమానాస్పదంగా మృతి చెందింది. ఈగలపెంట ఎస్సై కృష్ణయ్య వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లాకు చెందిన రాజ్‌కుమారి ఆదివారం దోమలపెంటకు చేరుకొని అదే గ్రామానికి చెందిన కాంపల్లి కృష్ణ అనే యువకుడి ఇంట్లో రెండు రోజులుగా ఉంటోంది. ఈ యువతి 3నెలల క్రితం కాంపల్లి కృష్ణకు పరిచయమైందని, గతంలో కూడా ఒకసారి వచ్చి వెళ్లిందని ఎస్సై పేర్కొన్నారు. అదే క్రమంలో ఆదివారం దోమలపెంటకు కృష్ణ అనే యువకునితో వచ్చానని, తను బీఎస్సీ నర్సింగ్ చదువుతున్నానని, చదువు పూర్తి చేసేందుకు రూ. 2 లక్షలు ఖర్చు అవుతుందని, ఇంటి వద్ద డబ్బులు ఇవ్వడం లేదని, తనకు ఇబ్బందిగా ఉందని చెప్పినట్లుగా యువకుడు వివరించాడని ఎస్సై తెలిపారు. అతను ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు, ఒక సూసైడ్ నోట్ కూడా రాసి ఉంచినట్లు తెలిపారు. యువతి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నందున యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని ఎస్సై తెలిపారు. మృత దేహాన్ని అమ్రాబాద్ పీహెచ్‌సీకి తరలించి పోస్టు మార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.



మృతి చెందిన రాజ్‌కుమారి

'స్వామినాథన్ కమిషన్ నివేదికను చట్టం చేయాలి'

పాలమూరు : రాష్ట్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ నివేదికను చట్టంచేసి అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటకు పెట్టిన ఖర్చుకు అదనంగా 50శాతం కలిపి రైతుకు ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ చెప్పిందని, దాన్ని చట్టం చేసి తక్షణమే అమలు చేయాలన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రవహిస్తున్న కృష్ణాజలాల నీటి పంపకంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం సూచించిన పంటలను వేసిన రైతులకు గిట్టుబాటు ధర లభించలేదన్నారు. రైతులు పంటలను పండించిన సమయంలో ధర తక్కువ చేసి రైతు నోట్లో మట్టికొట్టి... అనక అధిక ధరలకు పంటలను అమ్ముకుని రైతు, వినియోగదారుడిని నష్టంచేసి కేవలం దళారులకు లాభం చేసేందుకు ప్రభుత్వం చేస్తోందన్నారు. మార్కెట్ మాయాజాలం చేస్తోందన్నారు. మార్కెట్ యార్డులను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు. ఎన్‌డీఏ పాలనలో ఆత్మహత్యలు 40శాతం పెరిగాయన్నారు. 162సంఘాలతో సెప్టెంబర్ 16నుంచి దేశమంతా ప్రచారజాతా చేపడుతామని చెప్పారు. నవంబర్ 20వ తేదీన పెద్దఎత్తున ప్రచారం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఎం.లక్ష్మి, వి.వెంకటరెడ్డి, జి.జయరాజు, జిల్లా అధ్యక్షుడు అంజిలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డిండికి నీటిని తరలిస్తే అడ్డుకుంటాం

- ఉమ్మడి జిల్లాకు అన్యాయం జరిగితే సహించం
- అఖిల పక్షం ఆధ్వర్యంలో 1న ధర్నా
- ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి



కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

కందనూలు : ఉమ్మడి పాలమూరు జిల్లాకు అన్యాయం జరిగితే సహించేది లేదని, డిండికి నీటిని తరలిస్తే అడ్డుకుంటామని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జేఏసీ, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, వైసీపీలతోపాటు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను నిరసించే నాయకులతో కలిసి సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందిస్తామన్నారు. నీటి విషయంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు అన్యాయం జరిగితే సహించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రాజెక్టులు 90శాతం పూర్తయితే కొబ్బరికాయ కొట్టేందుకు ఇప్పుడు పనులు చేసి, తామే చేశామని భుజాలు తడుముకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎంజీఎల్ఐ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గానికి పూర్తి స్థాయిలో నీరందించేవరకు పోరాటం నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు కాకుండా డిండి ప్రాజెక్టు పేరుతో నల్గొండకు నీటిని తరలించేందుకు ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాగాలేదన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు ప్రతి ఎకరాకు పూర్తి స్థాయిలో నీరందించి, ఏ జిల్లాకైనా నీటిని తీసుకుపోవచ్చని ఆయన అన్నారు. సీపీఐ జిల్లా నాయకులు కందికొండ గీత మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాకు అన్యాయం చేసి నల్గొండ జిల్లాకు నీరే లా అందిస్తారన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు డ బ్బులివ్వకుండా వేధించడం ఎంతవరకు సమంజసమన్నారు. నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. నాగర్‌కర్నూల్ జడ్పీటీసీ సభ్యురాలు కొండా మణెమ్మ మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాదయ్య, ఎంపీపీ బండి శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు జంగమ్మ, నాగనూలు సర్పంచ్ శాంతమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వనజ, నిర్మల, శ్రీనిధి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకే యంత్రంతో 32 రకాల పరీక్షలు

- హెల్త్ క్యూబ్ డివైజ్ పరీక్ష యంత్ర ఆవిష్కరణలో ఎంపీ జితేందర్ రెడ్డి



మరికల్‌లో హెల్త్ క్యూబ్ డివైజ్ పరీక్ష యంత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ జితేందర్ రెడ్డి

మరికల్: ఒకే యంత్రంతో 32రకాల రక్త పరీక్షలు నిర్వహించే సౌకర్యాన్ని మొదటిసారి ఎంపీ జితేందర్‌రెడ్డి ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐడియా సెల్లార్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యూబ్ డివైజ్ పరీక్ష యంత్రాన్ని ఎంపీ జితేందర్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి, కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఐడియా వారు ప్రవేశపెట్టిన 32 రకాల రక్త పరీక్షల యంత్రాన్ని జిల్లాలోనే మొదటి సారిగా మరికల్‌లో ఏర్పాటు చేశామన్నారు. దీనిపై ఆశ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారని పేర్కొన్నా రు. ఒక్క పరీక్షకు ప్రైవేట్‌లో అయితే దాదాపు రూ.200 ఖర్చు అవుతుందని ప్రభుత్వం కేవలం రూ.20కే పరీక్షలు చేస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని సీఎం కేసీఆర్ కృషితో ఈ యం త్రం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఒక్కసారి పరీక్షలు చేయించుకుంటే ఆన్ లైన్ లో నమోదవుతుందన్నారు. ప్రతి ఒక్కరు ప్రైవేట్ ఆస్పత్రులను వదిలి ప్రభుత్వ దవాఖానాలకు రావాలని ఆయన కోరారు. అనంతరం ఆసుపత్రుల్లో కాన్పులు చేసుకున్న వారికి కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కృష్ణాదిత్య, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ ఓ హరి శ్చంద్రారెడ్డి, డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, టీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంబం శివకుమార్‌రెడ్డి, ఎంపీపీ శశికళ, ఎంపీటీసీ వీరన్న, మక్తల్ మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, పేట మార్కెట్ వైస్‌చైర్మన్ వెంకట్రామారెడ్డి, డా.హరినాథ్, ఐడియా ఎలక్ట్రానిక్ ఇంజనీర్ పునీత్, కృష్ణ కో ఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, ఆశా, ఏఎన్ ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
కొల్లాపూర్

వినాయకుడికి ఘనంగా పూజలు

పెంట్లవెల్లి: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గత ఐదు రోజులుగా గణనాథునికి పూజలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల గణ నాథుడి విగ్రహాలలను నిమజ్జనానికి తరలిస్తున్నారు. మరి కొన్ని చోట్ల పూజలు కొనసాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో వివిధ కమిటీల ఆధ్వ ర్యంలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం పలు గ్రామాల్లో విఘ్న వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : అర్జున్‌రెడ్డి

నత్తనడకన పీఆర్ఎల్ఐ పనులు : నాగం


పనులను పరిశీలిస్తున్న బీజేపీ బృందం

ఎల్లూరు (కొల్లాపూర్ రూరల్): పీఆర్ఎల్ఐ పనులు నత్తనడకన సాగుతున్నాయని బీజేపీ జాతీయ నాయకుడు నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ బృందంతో కలిసి ఆయన పీఆర్ఎల్ఐ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ 18ప్యాకేజీల్లో కేవలం రూ.1000 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. పనుల నిర్లక్ష్యానికి మంత్రి జూపల్లి బాధ్యత వహించాలన్నారు. పీఆర్ఎల్ఐ పంప్ కొనుగోలులో దాదాపు రూ.60కోట్ల అవినీతి జరుగుతోందన్నారు. నిర్వాసితులకు ఎకరాకు రూ.12 లక్షలకు పైగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొండయ్య, నాగోజి, తాలుకా నాయకులు జగదీశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి జూపల్లిని విమర్శించే స్థాయి లేదు'

కొల్లాపూర్: నిత్యం ప్రజలు, రైతు సమస్యల సాధన, కొల్లాపూర్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావును విమర్శించే స్థాయి అఖిల పక్ష పార్టీ నాయకులకు లేదని ఎంపీపీ నిరంజన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఎక్బాల్, రామాపురం, సోమశిల బాలరాజు, వెంకటస్వామి, టీఆర్ఎస్ నాయకులు రహీంలతో కలిసి మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జూపల్లి కృష్ణారావును చూసి ఓర్వలేకే అఖిలపక్ష పార్టీల నాయకులు నిర్వాసితుల పేరుతో బురద జల్లే ఆలోచన చేస్తున్నారన్నారు. అభివృద్ధినిరోధకులుగా కాంగ్రెస్, టీడీపీ నాయకులు తయారయ్యారన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు రాందాస్, స్వామి, రామకృష్ణ, సందీఫ్ ఉన్నారు.

పురాతన ఆలయాల్లో చొరబడి విగ్రహాల ధ్వంసానికి పాల్పడుతున్న దుండగులను గుర్తించికఠినంగా శిక్షించాలని వారు పోలీస్‌లను కోరారు.

కుడికిళ్ల హెచ్ఎంకు ఆటా జాతీయ అవార్డు

కొల్లాపూర్: ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5న ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసే ఆటా జాతీయ పురస్కారానికి కొల్లాపూర్ మండలం కుడికిళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బర్గుల శ్రీనివాస్‌శర్మ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆటా జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు తెలియజేసినట్లు శ్రీనాథ్‌శర్మ మంగళవారం పేర్కొన్నారు. ఇప్పటికే పలు అవార్డులను అందుకున్న శ్రీనాథ్‌శర్మ ఆటా జాతీయ అవార్డును అందుకోవడం అభినందనీయమని కుడికిళ్ల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

శిథిలావస్థలో గ్రంథాలయం

- పట్టించుకోని పాలకులు
- అవస్థల్లో పాఠకులు


శిథిలావస్థకు చేరిన గ్రాంథాలయం

పెంట్లవెల్లి: విజ్ఞాన భాండాగారాల్లో కొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. అనేక మంది పాఠకులకు విజ్ఞానం అందిస్తున్న మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆలనా పాలన పాలకులు పట్టించుకోక పోవడంతో చాలా వరకు శిథిలావస్థకు చేరుకుంది. ఇప్పుడు పేరుకు మాత్రమే గ్రంథాలయంగా మిగిలిపోయింది. ప్రతి సంవత్సరం గ్రంథాలయం శాఖ నుంచి నామమాత్రంగా పుస్తకాలు సరఫరా చేయడం తప్పితే మిగిగా సౌకర్యాలకు గురించి పట్టించుకోవడం లేదు. దీంతో పాఠకులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ గ్రంథాలయానికి ఒక చరిత్ర ఉంది. అప్పట్లో గ్రామస్థులు, పెద్దలు ప్రణాళికలు రూపొందించి గ్రంథాలయం నిర్మించారు. రెండు హాళ్లున్న ఈ గ్రంథాలయంలో ఒకటి పుస్తకాలకు, మరొకటి పాఠకులకు వినియోగిస్తున్నారు. భవనం కూడా శిథిలావస్థకు చేరి ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా మారింది. దీంతో పెచ్చులూడి ఎక్కడ మీదపడతాయోనని పాఠకులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో భవనంలోకి నీరు చేరి పుస్తకాలు తడిసిపోతున్నాయి. అధికారులు పట్టించుకొని నూతన భవనాన్ని నిర్మించాలని పాఠకులు కోరుతున్నారు.

నూతన భవనం నిర్మించాలి



అధికారులు గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలి. శిథిలావస్థకు చేరిన భవనంలోకి వెళ్లాలంటే భయంగా ఉంది. పై కప్పు పెచ్చులు ఊడి మీద పడుతుందేమోనన్న భయంతో లోపలికి వెళ్లి పుస్తకాలు చదవలేకపోతున్నాం.

- గాజుల రమేష్

వర్షపు నీరు వస్తోంది



వానాకాలంలో అయితే లోపలికి వెళ్లితే ఎప్పుడు పై పెచ్చులు మీద పడతాయోననే భయం ఉంది. వర్షపు నీరు చేరి ప్రభుత్వం సరఫరా చేస్తున్న విలువైన పుస్తకాలు నానుతున్నాయి. అధికారులు స్పందించి నూతన భవనం నిర్మించేందుకు కృషి చేయాలి.

- ఖలీల్

కోడేరు మండల సమాచారం

తహసీల్దార్ : 9000101490
వ్యవసాయాధికారి: 7288894355
ఎంపీడీఓ : 8008901073
ట్రాన్స్కో ఏఈ : 9440813495
సీఐ : 9440795725
ఎస్ఐ : 9440900914

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	: 5000
కందులు	: 5050
వరి(1010రకం)	: 1450
మొక్కజొన్న	: 1410

'బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి'

ముక్కిడిగుండం(కొల్లాపూర్ రూరల్): మండల పరిధిలోని ముక్కిడిగుండం సమీప ఉడుముల వాగు వద్ద బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల ధాటికి ఉడుముల వాగు పొంగి పొర్లడంతో రాకపోకలు బంద్ అయిపోయాయి. దీంతో గ్రామస్థులు, రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. పొలాలకు వెళ్లేందుకు దారి లేక రైతులు అవస్థలు పడుతున్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు ప్రభుత్వాని కోరుతున్నారు.

రోడ్డుపై పారుతున్న వాగు నీరు

పెంట్లవెల్లి: మండల కేంద్రానికి సమీపంలో మల్లేశ్వరం వెళ్లే దారిలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల ధాటికి రోడ్డుపై వర్షపు నీరు చేరింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి మల్లేశ్వరం వెళ్లే దారిలో వంతెన ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

దుండగులను శిక్షించాలని కొల్లాపూర్ బంద్


కొల్లాపూర్ రాజీవ్ కమాన్ ముందు ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

కొల్లాపూర్: పట్టణంలోని పురాతన ఆలయంలో నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీ, భజరంగ్ దళ్, విహెచ్ పీలు మంగళవారం కొల్లాపూర్ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజాము నుంచే వ్యాపార సముదాయాలు తెరవకుండా, ప్రైవేట్ వాహనాలను నడవనీయకుండా నాయకులు అడ్డుకున్నారు. అలాగే విద్యాసంస్థలను, ప్రభుత్వ కార్యాలయాలను, పెట్రోల్ బంకులను, సినిమా హాళ్లను మూసివేయించారు. అనంతరం రాజీవ్‌చౌరస్తా వద్ద ధర్నా చేసి నిరసన తెలిపారు. ధర్నాలో నాయకులు మాట్లాడుతూ పురాతన ఆలయాలకు ప్రభుత్వం భద్రత కల్పించాలన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. ధర్నాకు కాంగ్రెస్ నాయకులు మద్దతు పలికారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సందు రమేష్, రాష్ట్ర నాయకులు గిన్నెల వెంకటేష్, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్‌గౌడ్, సీనియర్ నాయకులు వీపనగండ్ల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ధనంజయ్‌గౌడ్, వీహెచ్ పీ జిల్లా అధ్యక్షుడు దొడ్లనారాయణ, హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు జక్కు రాజేందర్, భజరంగ్‌దళ్ జిల్లా ప్రముఖ్ బొమ్మరిల్లుభాస్కర్, ఉపాధ్యక్షుడు సుంకరిపురందర్, సుదర్శన్ శెట్టి, బాలు, అమర్‌నాథ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి కాశీపురంమహేష్, జాం పెద్దయ్య, కంటే వెంకటస్వామి, ప్రదీప్, అభిలాష్ రావు, ఏబీవీపీ భాగ్ కన్వీనర్ మెంటే శివకృష్ణ, భాను ప్రకాశ్ , పరమేష్‌లతోపాటు కాంగ్రెస్ నాయకులు గాలి యాదవ్, నాగరాజు, సురేందర్‌సింగ్, కాటం జంబులయ్య, పట్టణ బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: కొల్లాపూర్‌లో పురాతనవిగ్రహాలను ధ్వంసం చేయటాన్ని నిరసిస్తూ పెంట్లవెల్లిలో ఏబీవీపీ, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీగా కొత్త బస్టాండ్ చేరుకుని రాస్తారోకో చేశారు. పోలీసుల చొరవతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, నవీన్ , డాన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాల పండుగ


పెంట్లవెల్లిలో బోనాలతో వెళ్తున్న మహిళలు

కోడేరు: మండల కేంద్రమైన కోడేరులో మంగళవారం గ్రామ దేవత పోశమ్మకు మహిళలు బోనం కుండలతో మొక్కులను తీర్చుకున్నారు. డప్పుల సందడితో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో మహిళలు భారీగా బోనాలతో అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. గ్రామ దేవతను ఆరాధిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. మహిళలు, చిన్నారులు, పెద్దలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో అంకాలమ్మ బోనాలు


బోనాలతో వెళ్తున్న తల్లీ, కూతురు

పెంట్లవెల్లి: డప్పు వాయిద్యాలతో యువత ఆనందోత్సాహాల మధ్య మంగళవారం మాదాసి, మాదారి కుర్వలు అంకాలమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామం నుంచి మహిళలు మొదట అమ్మ గుడి దగ్గరికి అక్కడి నుంచి అంకాలమ్మ గుడి దగ్గరికి బోనాలను నెత్తిన పెట్టుకొని వెళ్లారు. అమ్మవారికి పూజలు చేసి బోన నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట్ల సురేందర్, ఎంపీటీసీ సభ్యురాలు మహేశ్వరమ్మ, ఎల్లయ్య, కుల సంఘ నాయకులు మౌలాలి, పరుశరాములు, వెంకటయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

సంజీవరాయా.. సల్లంగ చూడయా...

- అప్పన్నపల్లిలో వెలసిన పబ్బతి ఆంజనేయస్వామి
- ప్రతి ఏడాది చైత్రమాసంలో జాతర మహోత్సవాలు
- పట్టణంలోనే ప్రాచుర్యం పొందుతున్న దేవాలయం

అప్పన్నపల్లి(మెట్టుగడ్డ): సంజీవరాయా..సల్లంగ చూడయా అంటూ గ్రామస్థులతోపాటు పట్టణ ప్రజలతో కూడా నిత్య పూజలందుకునే స్వామి అప్పన్నపల్లి ఆంజనేయుడు. జిల్లా కేంద్రానికి సమీపంలోని అప్పన్నపల్లి గ్రామంలో పురాతన కాలంలో వెలసిన ఈ స్వామి నమ్మిన వారి కోర్కెలు తీర్చేవాడిగా ప్రాచుర్యం పొందాడు. పురాతన కాలంలో ప్రస్తుతం దేవాలయం ఉన్న ప్రాంతాన్ని సంజీవ కొండలు అని పిలిచేవారు. ఈ కొండల్లో వెలసిన ఆంజనేయుడిపై గల భక్తితో గ్రామంలో చాలామంది 'సంజీవ' అనే పేరు పెట్టుకున్నారు.పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయానికి పైకప్పు ఉండదు. అంతేకాకుండా ఆలయం పక్కనే పురాతన మర్రిచెట్టు ఉంటుంది. ప్రస్తుతం ఆలయ ధర్మ కర్తగా ఉన్న అభిమన్యరావు పూర్వీకు లు దేవాలయాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు.గ్రామస్తుల సహకారంతో ఆలయ రూపురేఖలు మార్చారు. దాతల సహకారంతోనే ఒక్కో నిర్మాణాలు చేపట్టారు. ప్రస్తుతం ఈ ఆలయం ఎంతో ఆహ్లాదకరంగా, ఆక ర్షణీయంగా ఉంటుంది. ప్రతి ఏడాది చైత్రమాసం ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు జాతర మహోత్సవా లు నిర్వహిస్తారు. చుట్టుపక్కల మండలాల నుంచి వేల సంఖ్యలో భక్తులు ఎడ్ల బండ్లు కట్టుకొనివస్తారు. అంతేకాకుండా ప్రతి ఏడాది కార్తీక మాసంలో దీపారాధన కార్యక్రమాన్ని కూడా ఘనం గా నిర్వహిస్తారు. పట్టణంలోని రా ఘవేంద్ర సేవా సమితి ఆధ్వర్యంలో వందల సంఖ్యలో పూజారులు వచ్చి మధ్వనవమి ఉత్సవాలను కూడా ని ర్వహిస్తారు. కొత్తగా వాహనాలు కొనుగోలు చేసిన వారు మొదటి పూజ చేయడానికి ఇక్కడికి ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. నిత్యం ఈ ఆలయం భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది. భక్తుల కోర్కెలు తీర్చే ఆపదమొక్కుల వాడిగా పవన పుత్ర హనుమంతుడు పేరుగాంచాడు.



స్వామివారి విగ్రహం



ఆంజనేయస్వామి ఆలయం

అందరి సహకారంతో ఆలయ అభివృద్ధి



గ్రామస్తులతో పాటు దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం. మా పూర్వీకుల కాలం నాటి నుంచి ఆలయ అభివృద్ధి కోసమే పని చేస్తున్నాం. మేము వివిధ శాఖల్లో ఉద్యోగులుగా పని చేస్తున్నప్పటికీ ఆలయానికి తరచూ వస్తుండడం, వివిధ పరిపాలన వ్యవహారాలు కూడా చూస్తుంటాం. ఆలయానికి కావలసిన అన్నింటిని మేము సమకూరుస్తున్నాం. మా పూర్వీకుల ఆశయాలను కొనసాగించేందుకు, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం.

- అభిమన్యరావు, ఆలయ ధర్మకర్త

స్వామి వారికి నిత్యపూజలు



స్వామి వారికి ఎంతో విశిష్టత ఉంది. స్వామిని నమ్ముకొని వచ్చిన వారి కోరికలు కచ్చితంగా తీరుస్తారు. అందుకోసమే భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. స్వామి వారికి నిత్య పూజలు జరుగుతాయి. ప్రతి రోజు దీపారాధన, అలంకరణ, నైవేద్య సేవలు ఉంటాయి. శనివారం ప్రత్యేక పూజలు కూడా ఉంటాయి. వ్రతాలు, ఇతర పుణ్యకార్యాలు కూడా నిర్వహిస్తున్నాం. పండుగ వేళల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. వివిధ గ్రామాల నుంచి భక్తులు వస్తుంటారు.

- ఉదయ్‌కుమార్, ఆలయ పూజారి



మహబూబ్‌నగర్

తిరుమల	జయ జానకీ నాయక
బాలాజీ	అర్జున్ రెడ్డి
వెంకటాద్రి	ఫిదా
వెంకటేశ్వర గోల్డ్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	ఆనందోబ్రహ్మ
మహేశ్వరి	లై
శ్రీకృష్ణ	జెంటిల్‌మెన్

కూరగాయల ధరలు



టమాట	40	క్యాప్సికమ్	48
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	30	దోస	20
పచ్చిమిర్చి	32	బీర్నీస్	40
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	24	ఆలుగడ్డ	16
క్యాబేజి	24	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	30

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కొతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	02

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

ఎన్‌టీఆర్ డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగువిభాగం అధిపతి పుష్పలత మాట్లాడుతూ మాతృ భాష విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా, మోయిన్ సయ్యద్, జేవీవీ జిల్లా అధ్యక్షులు అశోక్‌గౌడ్, యాదయ్య, అపర్ణ చతుర్వేది, రాజేశ్వరి, కేపీ. లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

'పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

పాలమూరు: గిరిజనులును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డీటీడీఓ పి.సంధ్యారాణి సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన మట్టి గణపతికి ఆమె ప్రత్యేక పూజలను చేశారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు ఆర్.రవిరాథోడ్, ఆర్.బి నాయక్, అంగోత్ గోవిందునాయక్, ఎ.అఖిల్‌నాయక్, రంజిత్ నాయక్, తిరుపతినాయక్, యువజనులు పాల్గొన్నారు.

'అర్హులు దరఖాస్తు చేసుకోవాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాలలో యంఎల్‌టీ ఒకేషనల్ గ్రూప్‌కు సంబంధించి ఖాళీగా ఉన్న గెస్టు అధ్యాపక పోస్టులకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8074544802ను సంప్రదించాలని కోరారు.

2 లోగా వివరాలు అందించండి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లాలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ కేజీబీవీ, మాడల్ రెసిడెన్షియల పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు ఈ ఫార్మనందు గల బ్యాంక్ అకౌంట ఐఎఫ్ ఎస్సీ కోడ్, ఇ-మెయిల్ ఐడి వివరాలను వచ్చే నెల 2లోపు అందజేయాలని డీఈఓ సోమిరెడ్డి ఒక ప్రకటనలో సూచించారు.

పాలమూరు సేవానిధి నుంచి ఆర్థిక సహాయం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : పాలమూరు సేవానిధి నుంచి కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ రూ. 15వేల విలువ గల చెక్కును మంగళవారం వికలాంగుడైన హన్మంతుకు అందజేశారు. హన్మంతు పాలమూరు యూనివర్సిటీలో ఎంఎస్‌డబ్ల్యూ రెండవ సంవత్సరం చదువుతున్నాడు.

ఆరోగ్య తెలంగాణకు పాటుపడాలి

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్
- వైద్య శిబిరం విజయవంతం

పాలమూరు/మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): ప్రజలందరు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని, అందుకు ప్రతి ఒక్కరు పాటుపడాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్వీఎస్ ఆస్పత్రి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో నిర్వహించిన వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం మహిళలకు మందుబిల్లలు పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ శిబిరంలో చెవి, ముక్కు, గొంతు వ్యాధికి సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులన్ని పంపిణీ చేశారు. సర్జరీ అవసరమైన వారిని ఎస్వీఎస్ ఆస్పత్రికి రెఫర్ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ , వైస్ చైర్మన్ రాములు, ఆస్పత్రి వైద్యులు, మెప్మా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

భూసేకరణ పనుల్లో వేగం పెంచండి: కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులకు, రైల్వేలైన్ లకు, హైవేరోడ్ల విస్తరణకు భూసేకరణపనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన భూసేకరణ పనులపై అధికారులతో సమీక్షించారు. రైల్వేలైన్ కు భూములు ఇచ్చేందుకు రైతులు సుముఖంగానే ఉన్నారని, అందుకు క్రాప్‌ప్లస్ పరిహారం కల్పి ఇవ్వాల్సి ఉందన్నారు. రైల్వే బడ్జెట్ వచ్చిందా లేదా అని రైల్వే ఇంజనీర్‌లను కలెక్టర్ ప్రశ్నించారు. బడ్జెట్ వస్తే నేరుగా రైతు అకౌంట్లలో జమ చేయాలని సూచించారు. రోడ్డు వెడల్పులో భూములు కోల్పోయిన రైతులకు డబ్బులు వస్తాయి. వారి అకౌంట్‌లో జమ చేశారా లేదా అని సంబంధిత అధికారులను అడిగారు. ఉదండపూర్, కర్వెన రిజర్వాయర్ల క్రింద భూసేకరణ పరిస్థితులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఫారమ్-సి అయినప్పుడు ఫారమ్ బి1 తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల వ్యారిఫికేషన్ ఎలా జరుగుతుందని నారాయణపేటసబ్ కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ఆర్డీఓ మహబూబ్‌నగర్ లక్ష్మీనారాయణలను అడిగి తెలుసుకున్నారు. బైపాస్ రోడ్డు కొంత ప్లానింగ్ మార్చాలని డిప్యూటి సీఎం ఆదేశించారని అందుకు ప్లానింగ్ సిద్ధంగా ఉందా అని ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జేసీ కె.శివకుమార్‌నాయుడు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆపరేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్‌ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్‌ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

'అంటు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి'

మహబూబ్‌నగర్ టౌన్: వర్షాల కారణంగా వచ్చే వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం ఎంపీడీఓ సమావేశమందిరంలో ఈఓఆర్డీలతో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. గ్రామాలలో గ్రామ కార్యదర్శులు అలర్ట్‌గా ఉండాలని సూచించారు. తాగునీటిలో క్లోరినేషన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ మండలాల ఈఓఆర్డీలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

- విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి
- జాతీయ క్రీడా దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్
- ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేత



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ క్రీడలు: క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జాతీయక్రీడా దినోత్సవాన్ని జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేడియం మైదానం నుంచి విద్యార్థులు, క్రీడాకారులచే నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చిన్నతనం నుంచే క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ర్యాలీలో డీవైఎస్ఓ సత్యవాణి, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, క్రీడా ప్రతినిధులు చెన్న కిష్టప్ప, కోచ్ లు పాల్గొన్నారు.

● ధ్యాన్ చంద్ స్ఫూర్తితో ముందుకుసాగాలి: జేసీ

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ మీటింగ్‌హాల్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండ్రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, క్రీడాసంఘాల ప్రతినిధులకు, పీఈటీలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జేసీ హాజరై మాట్లాడుతూ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ సత్యవాణి, చెన్నక్రిష్టప్ప, క్రీడాసంఘాల ప్రతినిధులు దుమర్ల నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలకు వయోజన విద్య

మహబూబ్‌నగర్ క్రైం: ఖైదీలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు జిల్లా జైళ్లో మంగళవారం వయోజన విద్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. జైలులో ఉన్న ఖైదీలకు సాక్షరభారత్ మండల, గ్రామ కో-ఆర్డినేటర్ల ద్వారా ప్రతిరోజు తరగతులు నిర్వహించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు జైలు ఇన్ చార్జి సూపరింటెండెంట్ అర్జున్ రావు తెలిపారు. కార్యక్రమంలో వయోజనవిద్య డిప్యూటీ డైరక్టర్ వీరభద్రరావు, ఏపీఓ రాంచంద్రయ్య, సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి, జైలర్లు శ్రీనునాయక్, వెంకటేశ్వరస్వామి, డిప్యూటి జైలర్ సుధాకర్‌రెడ్డి, ఉపేందర్, హెడ్ వార్డర్ వెంకటేశ్వర్‌రావు, రామారావు, జోగరావు, తదితరులు పాల్గొన్నారు.

'పగటిపూట నిమజ్జనానికి తరలించాలి'

మహబూబ్‌నగర్ టౌన్: పట్టణంలో వినాయకులను ప్రతిష్ఠించిన నిర్వాహకులు పగటి పూటనే నిమజ్జనానికి తరలించాలని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మద్దిరాదిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో వీహెచ్ పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 11గంటలకు ధ్వజారోహణం ఉంటుందని, తిలక్ విగ్రహం వద్ద పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

'ప్రతి ఇంట్లో సోలార్ లైట్లు వెలగాలి'

మహబూబ్‌నగర్ టౌన్: పట్టణంలోని ప్రతి ఇంట్లో సోలార్ లైట్లు వెలగాలనే ధ్యేయంతో దివ్యాంగ్ సోలార్ సొసైటీ పని చేస్తోందని పలువురు యువతులు పేర్కొన్నారు. ఇటీవల శిక్షణ పూర్తి చేసిన యువతులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల సోలార్ లైట్లను విక్రయిస్తున్నారు. వీటి ధర రూ. 2000లనుంచి 150ల వరకు ఉంటుందన్నారు. అందరికి అందుబాటులో ఉండేలా సరసమైన ధరకే అందిస్తున్నామని సుజాత అనే యువతి పేర్కొంది.

పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి

నేడు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ

పాలమూరు: ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని టీఎన్ జీవోస్, ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపడుతున్నట్లు టీఎన్ జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రామక్రిష్ణారావు, ఆర్.చంద్రానాయక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్ జీవోస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోడపత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో కోశాధికారి శ్రీధర్‌గౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి, గంగాధర్, వెంకట్రామిరెడ్డి, రాజగోపాల్,నారాయణరెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

'లక్ష్యసాధన కోసం కష్టపడి చదవాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: విద్యార్థులు లక్ష్యసాధన కోసం కష్టపడి చదవాలని అప్పుడే విజయం వరిస్తుందని ప్రముఖ సైకాలజిస్ట్ జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎదిర జడ్పీ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రేరణ తరగతులు నిర్వహించారు. హెచ్ ఎం జగదీశ్వర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ గోపాల్, ఉపాధ్యాయులు రమణారెడ్డి, హేమంత్ రెడ్డి, జయతులసి, మేరిపుష్ప, భువనగిరి, చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

పాలమూరులో నేడు గణేష్ నిమజ్జనం

- వేడుకలకు భారీ బందోబస్తు
- శోభాయాత్రకు రూట్‌మ్యాప్
- డీజేలకు అనుమతి లేదు : - డీఎస్పీ భాస్కర్

మహబూబ్‌నగర్ క్రైం: ఐదు రోజులుగా అశేష భక్తజనంచే పూజలందుకున్న గణనాథులు బుధవారం నిమజ్జనానికి తరలనున్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉదయం నుంచే పాలమూరు పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా హన్వాడ చెరువులో నీళ్లు లేకపోవడంతో అన్ని విగ్రహాలను బీచ్ పల్లికి తరలించనున్నారు. జిల్లా కేంద్రంలో శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున పోలీసులు ఆయా ప్రాంతాల వారిగా విగ్రహాల తరలింపునకు రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేశారు. మర్లు, టీచర్స్ కాలనీ, క్రిస్టియన్ పల్లి ప్రాంతాల వినాయకులను పట్టణంలోకి రాకుండా భూత్పూర్ రహదారి గుండా బీచ్ పల్లికి తరలించాలని, పద్మావతికాలనీ, న్యూటౌన్ , విగ్రహాలను అంబేద్కర్ చౌరస్తా, తెలంగాణ చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా గడియారం చౌరస్తాకు చేరుకొని అక్కడి నుంచి భూత్పూర్ రహదారిపైకి చేర్చనున్నారు.

● నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఇన్ చార్జి ఎస్పీ కల్మేశ్వర్ ఇప్పటికే బందోబస్తు పోలీసు లకు దిశ నిర్దేశం చేశారు. వేడుకలకు ఇద్దరు డీఎస్పీలు, ఆరుగురు సీఐలు, 27 మంది ఎస్సైలు, 67మంది ఏఎస్సైలు, 152మంది కానిస్టేబుల్, 37 మంది హోంగార్డులు, 2 స్పెషల్ పార్టీబృందాలు బందోబస్తు నిర్వహించనున్నాయి.

● నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు - డీఎస్పీ భాస్కర్

గణేష్ నిమజ్జనం సందర్భంగా శాంతియుతంగా నిర్వాహకులు వేడుకలు జరుపుకో వాలని డీఎస్పీ భాస్కర్ సూచించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శోభాయాత్రలో డీజేలు ఉపయోగించకూడదని, మద్యం తాగి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. విగ్రహాలను తరలించేటప్పుడు విద్యుత్ వైర్లను చూసుకోవాలని, చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని నిర్వాహకులకు సూచించారు.

వైభవంగా వినాయకులకు పూజలు



పూజల్లో పాల్గొన్న టీడీపీ నేత వెంకటేశ్

మహబూబ్‌నగర్ టౌన్: పట్టణంలో కొత్తగంజ్, మర్లు, వేపూరిగేరిలో ప్రతిష్ఠించిన వినాయకుల ప్రతిమల వద్ద టీడీపీ నియోజకవర్గం ఇన్ చార్జి ఎన్ పీ వెంకటేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. వేపూరిగేరి లో డీసీసీ మాజీ అధ్యక్షుడు ఎస్. ముత్యాల ప్రకాష్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పలువురు పాల్గొన్నారు.

● వర్షం కారణంగా వినాయకుల మండపాల వద్ద పూజలు, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు, నిర్వాహకులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

● మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం రవీంద్రనగర్, రాంనగర్, కురిహిణి శెట్టికాలనీ, శ్రీనివాసకాలనీ, పీర్ల బావి, ఏనుగొండ తదితర మండపాల వద్ద వినాయకులకు పూజలు చేశారు.

బీజేపీ సినిమా సెల్ ఆధ్వర్యంలో లఘుచిత్ర పోటీలు

క్లాక్‌టవర్: భారతీయ జనతాపార్టీ సినిమా సెల్ ఆధ్వర్యంలో లఘు చిత్ర పోటీలు నిర్వహించనున్నట్లు కో-కన్వీనర్ డి.కె.రవికుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి పోతుల రాజేందర్‌రెడ్డి, ఎస్సీమోర్చా జీవన్ శివకుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విమోచన సెప్టెంబర్ -17 గురించి లఘుచిత్రంలో ఉండాలన్నారు. సెప్టెంబర్ 15లోగా బీజేపీ జిల్లా కార్యాలయంలో లఘుచిత్రాలను సమర్పించాలని కోరారు.

'బకాయిలను చెల్లించాలి'

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలు చెల్లించాలని జనరల్ఆస్పత్రి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ఎంబీ కృష్ణయ్య మాట్లాడారు. పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, లేదంటే నిరంతర సమ్మెకు దిగుతారని హెచ్చరించారు.

'యువతలో మానవీయతను పెంపొందించాలి'

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): యువతలో జాతీయభావాన్ని, మానవీయతను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రెడ్‌క్రాస్ చైర్మన్ మద్దిఅనంతరెడ్డి అన్నారు. మంగళవారం వీహెచ్ ఆర్ఎం, వివేకనంద డిగ్రీ కళాశాలల్లో యువ రెడ్‌క్రాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రథమ చికిత్స, ప్రకృతి వైపరీత్యాల నష్టనివారణ అనే అంశంపై శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్రశాఖ యూత్ కోఆర్డినేటర్ రమణ, వైఆర్‌సీ కోఆర్డినేటర్లు, ఆయా కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

'టీ- మాస్ పేదల పక్షాన పోరాడుతోంది'

పాలమూరు: టీ-మాస్ పేదల పక్షాన ఉండి పోరాటం చేస్తోందని జిల్లా చైర్మన్ జలజం సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను చర్చించారు.కార్యక్రమంలో కిల్లెగోపాల్, బి.చంద్ర కాంత్ , ఎ.రాములు, వి.కురుమూర్తి, రాయికంటి రాందాసు, సింగిరెడ్డి పరమేశ్వర్, హాజమ్మ, యం.కుర్మయ్య, విజయ్‌కుమార్, గులాంగౌస్ పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న చేపట్టే నిరసనకు ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుంకుడు శ్రీనివాస్, మరికంటి బాల్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరసనకు ఉద్యోగులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షుడిగా రవికిరణ్

రాజేంద్రనగర్: మానవ హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రవికిరణ్ నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం దక్షిణ ప్రాంత కో ఆర్డినేటర్, తెలంగాణ అధ్యక్షుడు కాల్వేటి ఆనంద నియామకపత్రాన్ని ఇచ్చారు. తనకు బాధ్యతలు అప్పగించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ చౌర్యంలో వ్యక్తి రిమాండ్

మహబూబ్‌నగర్ క్రైం: విద్యుత్ చౌర్యం కేసులో పటేల్ జ్ఞానేశ్వర్‌రెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విద్యుత్ విజిలెన్స్ ఎస్సై జగన్ వివరాల ప్రకారం మద్దూర్ మండలం తిమ్మారెడ్డిపల్లికి చెందిన జ్ఞానేశ్వర్‌రెడ్డి విద్యుత్ చౌర్యం చేస్తు పట్టుపడడంతో సీఐ లక్ష్మీనారాయణ ఆదేశానుసారం కేసు నమోదు చేసి కోర్టులో హాజపర్చారు. కోర్టు ఉత్తర్వుల మేరకు రిమాండ్‌కు తరలించారు.

7న ఎంవీఎస్‌లో జాతీయ సదస్సు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: సెప్టెంబర్ 7న జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఉర్దూ ల్యాంగ్వేజెస్ న్యూఢిల్లీ, మానవ వనరుల అభివృద్ధిశాఖ సహకారంతో ఒక్కరోజు జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పీయూ వీసీ బి.రాజారత్నం పోస్టర్‌ను ఆవిష్కరించారు. అధ్యాపకులు డాక్టర్ గీతానాయక్, రవికుమార్, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శ్రీపతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

'బడిబయటి పిల్లలను చేర్పించండి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: స్థానిక రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6 నుంచి 14 ఏళ్లలోపు బడిబయటి పిల్లలను, అనాథ పిల్లలను చేర్పించాలని యూఆర్ఎస్ స్పెషల్ ఆఫీసర్ ఖాజా ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు మూడు పూటల భోజనం, దుస్తులు, నాణ్యమైన విద్య అందించనున్నట్లు తెలిపారు.

ఈనామ్ పై మార్కెట్ ఏజెంట్లకు శిక్షణ

రాజేంద్రనగర్: ఈనామ్ విధానంపై అవగాహన కోసం ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డుల కమీషన్ ఏజెంట్లు శిక్షణ కోసం నిజామాబాద్‌కు తరలివెళ్లారు. అక్కడ అమలు చేస్తున్న విధానాన్ని తెలుసుకునేందుకు స్థానిక ఎమ్మెల్యేతో మహబూబ్‌నగర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్ బేటీ అయ్యారు.

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.

క్లిక్ అండ్ ఫైండ్



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంతX , క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్టు, బయోకెమిస్టు, ఎపిడెమియోలజిస్టు, న్యూరో సైంటిస్టులను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో

డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి


పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



ఔనా!


నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



చెప్పగలరా?

జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

పదాలు గుర్తించండి

shoe, duck, doll, globe, block, green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీఅతివి ▶ ....
4. నంవమార్త ▶ ....

జవాబులు

చెప్పగలరా? : జాతీయం

జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం

జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది.
ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.
ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..
1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..
టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.
టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: సి
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.
2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: బి
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.
3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: ఎ
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.
4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: డి
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు
5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: డి
వివరణ: గాయిటర్ మినహా మిగిలినవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.
6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: ఎ
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్
7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: బి
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.
8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: సి
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.
9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.
10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: ఎ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.
11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: సి
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.
12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: డి
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.
13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: డి
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.
14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: బి
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.
15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: డి
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట
16. ఎ) బైకాల్ బి) థాల్ సి) చిలక డి) థార్
సమాధానం: డి
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.
17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) ద్వారక
సమాధానం: సి
వివరణ: ఎల్లోరా మినహా మిగిలినవన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం
18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: బి
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. ఆయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.
19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటుమినస్
సమాధానం: ఎ
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.
20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: డి
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.
21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: బి
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.
22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: ఎ
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.
23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: సి
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.
24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: డి
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.
25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: ఎ
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.
26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: ఎ
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.
27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: సి
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.
28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: డి
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.
29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: సి
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.
30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: డి
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.
31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతోవన్ డి) పారడే
సమాధానం: సి
వివరణ: బీతోవన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.
32. ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: డి
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.
33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.
34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: బి
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.
35. ఎ) దాద్రానగర్ హవేలి బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: డి
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.
36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: సి
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.
37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజల్ డి) తాన్ సేన్
సమాధానం: బి
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.
38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: బి
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు
39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: ఎ
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్ .

JOBS ఉద్యోగాలు

సిడాక్

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 67
ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు
ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్ లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొన్న తరవాత హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 66
టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.
వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.
సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.
మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. **భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?**
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. **భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?**
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

3. **భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?**
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. **భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?**
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. **భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?**
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. **కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?**
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. **భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?**
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. **రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?**
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. **రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?**
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. **రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. **భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?**
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. **రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. **రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?**
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. **రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?**
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. **రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?**
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. **షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?**
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. **పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?**
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. **రాష్ట్రపతి పదవీకాలం?**
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. **రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?**
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. **రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?**
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. **లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?**
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. **రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?**
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. **1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?**
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. **రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?**
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. **రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?**
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. **రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?**
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. **రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?**
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. **మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?**
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. **రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?**
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. **ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?**
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్
5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. **ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?**
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. **80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ట సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?**
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. **ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?**
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్ సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. **భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?**
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. **తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?**
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. **భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?**
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. **భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?**
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. **భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?**
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. **ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?**
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. **భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?**
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. **సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?**
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. **ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?**
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. **రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?**
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. **ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?**
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. **రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?**
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. **ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?**
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. **జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?**
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. **రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?**
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. **ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?**
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. **భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?**
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

		15) ఎ	24) ఎ	33) సి	42) బి
		16) బి	25) సి	34) ఎ	43) సి
1) సి	8) బి	17) సి	26) బి	35) డి	44) బి
2) ఎ	9) సి	18) బి	27) ఎ	36) సి	45) డి
3) ఎ	10) బి	19) సి	28) డి	37) బి	46) ఎ
4) డి	11) ఎ	20) డి	29) డి	38) ఎ	47) బి
5) ఎ	12) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
6) సి	13) సి	22) సి	31) సి	40) డి	49) ఎ
7) బి	14) డి	23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్ డి/ ఎమ్మెస్సీ - పిహెచ్ డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్ ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్ డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM

SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR FORUM MALL - 2.00PM

INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM

